అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 21 జూన్ 2025 పేజీలు : 04

# పత్తా లేని బాలయ్య, పవన్‌లు

- రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల విమర్శలు
- వైభవంగా వైసిపి పదవుల పట్టాభిషేకం





వైయస్‌కు నివాళులర్పిస్తున్న దృశ్యం , హాజరైన ముఖ్య నాయకులు

**హిందూపురం జూన్ 20 ప్రభాతవార్త**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఇటీవల కొత్తగా కమిటీల్లో నియమితులైన వారికి పట్టాభిషేకం పేరుతో కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దీపిక వేణు రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామల, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ, పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శ్యామల మాట్లాడుతూ స్థానిక టిడిపిఎమ్మెల్యే బాలయ్యపై విమర్శలు దాడికిదిగారు. మూడుసార్లు గెలిచామని చెప్పుకుంటున్న బాలయ్య కనీసం హిందూపురానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కూడా తెలీదని ఎద్దేవా చేశారు. కేవలం రికార్డులకే పరిమితమైందన్నారు. ఆరునెలలకోమారు చుట్టపుచూపుగా హిందూపురానికి వచ్చే బాలయ్యకు ప్రజా సమస్యలు పట్టవని విమర్శించారు. ఈవీఎంల మోసం తోనే రాష్ట్రం లో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిందని ఇందుకు ఉదాహరణ హిందూపురంలోని ఓ పోలింగ్ బూత్‌లో పడినఓట్లే సాక్ష్యం అని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పత్తా లేడన్నారు. ఎక్కడన్నా కనబడితే ఆచూకీ తెలపాలని అన్నారు. ఎక్కడో కూర్చుని ఆయన ప్రకటనలు చేస్తుంటారని ఎద్దేవా చేశారు. అమ్మ ఒడి సహా ఎన్నో పథకాలను సీఎంగా జగన్ చేసి చూపించాలని, పార్టీ కార్యకర్తలు అంతా మరల జగన్ సీఎం అయ్యేంతవరకు వెన్నుపోటు రాజకీయాలు చేయకుండా నిబద్ధతతో పనిచేస్తామని పార్టీ శ్రేణులతో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, కురుబ విభాగం రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు శివకుమార్, మున్సిపల్ ప్రతిపక్ష నాయకులు ఆసిఫ్, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు నాగమణి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, వజ్ర భాస్కర్ రెడ్డి, హిందూపురం, చిలమత్తూరు ఎంపీపీలు, పార్టీ కన్వీనర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ కమిటీల ప్రతినిధులు, చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం టౌన్, రూరల్ మండలాల నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## పామిడి ప్రైవేట్ విద్యాసంస్థల్లో

# భారీగా ఫీజుల వసూళ్ళు

- పి.జి విద్యార్థులకంటే ఎల్‌కేజీ విద్యార్థులకే ఖర్చెక్కువ
- చదువుల భారం తల్లిదండ్రులకు తడిసి మోపెడు
- జూన్ ప్రారంభంలోనే అడ్మిషన్లు
- విద్యా వాపారానికి తెరలేపిన ప్రైవేట్ విద్యాసంస్థలు
- నిద్రావస్థలో విద్యాశాఖ




**పామిడి, జూన్ 20 ప్రభాతవార్త**

గతం చదువు కుంటున్నాము వర్తమానంలో చదువుకొంటున్నాము అన్న చందంగా పామిడిలో ప్రైవేట్ విద్యాసంస్థలు భారీగా ఫీజుల వసూళ్ళకు పాల్పడుతూ తమ వ్యాపారానికి తెరలేపాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వేసవి శెలవులు ముగిసిన తదనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభం అయ్యాకనే అడ్మీషన్ల ప్రక్రియను మొదలు పెట్టాలన్న ప్రభుత్వ నిభంధనలను ప్రైవేట్ విద్యాసంస్థలు తుంగలో తొక్కుతూ జూన్ మాసం ప్రారంభం నుండే అడ్మీషన్లు డొనేషన్లను జోరుగా సాగిస్తున్నప్పటికీ నివారించాల్సిన సంబంధిత విద్యాశాఖ నిద్రావస్థలో తూలుతుందన్నది పలువురి వాధన. ప్రైవేట్ విద్యాసంస్థలు తమ విద్యా వ్యాపారానికి తెరలేపటం ఫలితంగా చదువలకు అనుబంధమైన విద్యార్థుల ఖర్చులు తల్లిదండ్రులకు తడిసి మోపెడు అవుతు న్నాయి. యూనివర్శిటీల్లో విద్యనభ్యశించే విద్యార్థి ఏడాదికి ఖర్చు పెట్టనున్న మొత్తం కంటే ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఎల్‌కేజీ చదువుతున్న విద్యార్థికి పెడుతున్న ఖర్చే అధికం అవుతుందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. విద్యాసంవత్సరం ప్రారంభం కావటంతో తల్లిదండ్రుల హడా విడి అంతా ఇంతా కాదు దీంతో పిల్లలను పాఠశాలల్లో చేర్పించటానికి ఫీజులతో పాటు వివిధ రూపాల్లో ప్రైవేట్ విద్యాసంస్థలు నిలువునా దోచుకుంటున్నాయన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నర్సరీ నుండి ఎల్‌కేజీ యూకేజి ఇలా ఒక్కో తరగతికి ఒక్కో విధంగా ఫీజులను నిర్ణయించటంతో రెండు మూడేళ్ళ క్రితం ఎల్‌కేజీలో చేర్పించటానికి రూ.10 వేలలోపు డిమాండ్ చేయగా ఈఏడాది ఫీజులు డొనేషన్లు పుస్తకాలు నోటుపుస్తకాలు దుస్తులు అంటూ దాదాపు రూ.20 వేలకు పైగానే దండుకుంటూ తీసుకుంటున్న డబ్బుకు నామమాత్రంగా రశీధులు ఇస్తున్నాని విశ్వసనీయ సమాచారం. పామిడి పట్టణం రూరల్ ప్రాంతాల్లో మొత్తం 62 ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖకు ఏడాదికి రూ.కోట్లను అందిస్తున్నప్పటికీ వాటి నిర్వాహణ లోపభూయిష్టంగా ఉండటం కారణంగా తప్పనిసరి పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థంలో చేర్పించటానికి ఆసక్తిని కనబరుస్తున్నారని ఈ దుస్థితికి విద్యాశాఖాధికారులు, ఉపాద్యాయులు సమిష్టి బాద్యతను వహించాలన్న డిమాండ్ బలంగానే వినిపిస్తోంది. కంప్యూటర్ ల్యాబ్, స్పోర్ట్స్ కల్చరల్ షూస్ ఎడ్యుకేషన్ బిల్డింగ్ డొనేషన్లు ఇలా వివిధ రకాల పేర్లతో ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులు డబ్బును దండుకుంటున్నట్లు తెలుస్తోంది. అటు పట్టణం ఇటు రూరల్ ప్రాంతాల్లోని ప్రైవేట్ విద్యాసంస్థలకు ఎన్నింటికి గుర్తింపు ఉన్నదో విద్యాశాఖాధికారులు బహిర్గతం చేయకపోగా ఫీజులు పాఠ్య, నోటుపుస్తకాలు యూనిఫాం షూస్ ఇతరత్ర వాటికి టెక్నో పేరిట ఎల్‌కేజీకే దాదాపు రూ.20 వేల వరకూ వసూలు చేస్తూ సంస్థలు ప్రముఖమైనవని ప్రకటించుకుని మభ్యపెడుతున్నప్పటికి అటువైపు కన్నెత్తి చూడకపోవటం విడ్డూరంగా ఉందని పలువురు అధికారుల తీరుపై మండిపడుతున్నారు.

### ప్రైవేట్ విద్యాసంస్థల అనుమతులు వసతులపై నోరు మెదపని అధికారులు

ప్రైవేట్ విద్యాసంస్థల అనుమతులు వసతులు ఉపాద్యాయ బృందం విద్యార్హత విద్యాహక్కు చట్టం ఇతరత్రా అంశాలపై విద్యాశాఖాధికారులు నోరు మెదపకపోవటంపై సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిమాపక, రెవెన్యూ, పంచాయతీ, విదాశాఖాధికారులు ప్రైవేట్ విద్యాసంస్థల భవనాలను పరిశీలించి ప్రభుత్వ నిబందనలకు అనుగుణంగా కట్టడాలు ఉన్నాయా.. ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే ప్రాణహాని జరిగే ముప్పు ఉందా.. మరుగుదొడ్లు, త్రాగునీటి వసతి, క్రీడామైదానం, హాస్టల్ వసతులను పరిశీలించిన తరువాతనే వాటికి అనుమతులను ఇవ్వాల్సి వుండగా మరి ఆయాశాఖల అధికారులు ఒక్కసారైనా ప్రైవేట్ విద్యాసంస్థలను పరిశీలించలేదన్నది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా అయాశాఖల అధికారులు ప్రైవేట్ విద్యాసంస్థలను పరిశీలించి అన్నిరకాల అనుమతులు ఉన్నాయా.. లేవా.. అన్నది బహిర్గతం చేస్తూనే అధిక ఫీజుల వసూళ్ళను నివారించి ఏ ఒక్క అనుమతి కూడా లేని ప్రైవేట్ విద్యాసంస్థల నిర్వాహకులపై చర్యలు చేపట్టి అన్నిరకాల అనుమతులు ఉంటేనే విద్యాసంస్థలు కొనసాగించే విధంగా ఆదేశాలు జారీ చేయాల్సిన అవసరం ఎంతైనావుందని ప్రజలు కోరుతున్నారు.

## ఆర్డిటి సమస్యను రాష్ట్ర పెద్దలు

# ప్రధాని దృష్టికి తీసుకెళ్తారా ?

- ఎఫ్‌సిఆర్ఏ అనుమతులలో జాప్యం ఎన్నాళ్ళు - అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు స్పందిస్తారా?
- ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు రాకపోతే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు ప్రశ్నార్థకం - ఇప్పటికే ఆగిపోయిన ఆర్డిటి ఉన్నత విద్యా పథకం



అనంతపురంలో ఆర్డీటీ ప్రధానకార్యాలయం



మాజీ రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మంచో ఫెర్రర్ (ఫైల్ ఫోటో)

**అనంతపురం, జూన్ 20 (ప్రభాతవార్త బ్యూరో)**

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోడీ శనివారం రాష్ట్ర పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) కి కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను పునరుద్ధరించే విషయంలో రాష్ట్ర పెద్దలు చొరవ తీసుకొని ప్రధానమంత్రి కి దృష్టికి తీసుకుపోతారా లేదా అన్నది రాయలసీమ జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందించి ప్రధాని దృష్టికి తీసుకెళ్తారా లేదా అన్నది ఆర్డిటి అభిమానంలో చర్చ ఇప్పటికే ఆర్డిటి విషయంలో సానుకూలంగా స్పందించి గతంలో సీఎం చంద్రబాబు నాయుడు కేంద్రానికి లేఖ రాసినట్లు సమాచారం. రాష్ట్ర యువ నాయకుడు, మంత్రి నారా లోకేష్ అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఆర్డిటి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మంచో ఫెర్రర్, తదితర ప్రజాప్రతితులు నారా లోకేష్ ను కలిసి సమస్య ను వివరించడంతో ఢిల్లీలో ఫాలోఅప్ చేసే బాధ్యతను ఎంపీ శ్రీకృష్ణదేవరాయలకు ప్రత్యేకంగా అప్పగించినట్లు తెలుస్తోంది. ఎంపీలు శ్రీకృష్ణదేవరాయలు , సతీష్ తదితరులు ఇప్పటికే ఢిల్లీలో ఎఫ్ సి ఆర్ ఏ ఉన్నతాధికారులను కలిసి ఒక ప్రయత్నం చేసినట్లు తెలియ వచ్చింది.. అయినప్పటికీ ఇంకా ఎఫ్ సి ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఆర్డిటికీ రాలేదు. ఈనెల నాలుగో తేదీ నుంచి 19 తేదీ వరకు అనంతపురం మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆధ్వర్యం లో ఆర్డిటి సమస్యపై పాదయాత్ర కూడా చేశారు. కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో చేసిన పాదయాత్రలో జిల్లాకు చెందిన పలువురు వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డిటి సమస్య పై త్వరలో శ ు భ వ ా ర ్ త  ఉ ం ట ు ం ద ని , అ వ స ర మ ై తే ఎమ్మెల్యేలు ,ఎంపీలు , మంత్రులు గెలిచి ఢిల్లీకి వెళ్లి ఒత్తిడి తెస్తామని కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నుంచి ఎప్పుడు శుభవార్త వస్తుందని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారు. కాగా దశాబ్దాలుగా ప్రతి ఏటా 350 నుంచి 500 కోట్ల రూపాయల వరకు ఆర్డిటి ద్వారా జరిగే వివిధ అభివృద్ధి, సంక్షేమ ,సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశ్నాత్మకంగా మారింది. కుల, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఆర్డిటి అందిస్తున్న విశేష సేవలు గుర్తించి దేశ స్థాయిలో గతంలో రాష్ట్రపతి చేతుల మీదుగా ఆర్డిటి అవార్డులు అందుకుంది. లావాపేక్ష లేకుండా సేవా దృక్పథంతో ఆర్డిటి కార్యక్రమాలను మెచ్చుకొని స్పెయిన్ దేశం ఇచ్చే అత్యున్నత పురస్కారాన్ని కూడా ఆర్డిటికీ ఇచ్చి గౌరవించింది. ఈ విధంగా దేశస్థాయిలోనూ, రాష్ట్రస్థాయిలోను ఆర్డిటి సేవా కార్యక్రమాలను అధికారులు, పాలక ప్రభుత్వాలు గుర్తించి గౌరవిస్తూ ప్రోత్సహిస్తూ వస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటం ప్రభుత్వం, గతంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు, ఉన్నతాధికారులు ఆర్డిటికీ అండగా నిలబడుతూ వచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఆ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు కూడా సానుకూలంగా ఉంటూ వస్తున్నారు. రాజకీయాలకతీతంగా ఆర్డిటి చేస్తున్న సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాల వల్లే అన్ని రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అండగా నిలబడ్డాయి. అయితే నాలుగు దశాబ్దాలుగా పెద్ద ఎత్తున చేసిన అభివృద్ధి, సామాజిక సేవా కార్యక్రమాలను కేంద్రం గుర్తించకుండా చిన్న,చిన్న సాంకేతిక కారణాలు, ఆడిట్ నివేదికలో తప్పులు దృష్టిలో ఉంచుకొని ఈ ఏడాది ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికీ నిలుపుదల చేయడంతో పెద్ద సమస్య వచ్చి పడింది. ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఉంటేనే విదేశాల నుంచి వివిధ రూపాల్లో అభివృద్ధి, సామాజిక సేవ, మహిళా అభివృద్ధి తదిత కార్యక్రమాలకు కోట్లాది రూపాయల నిధులు వస్తాయి. ఆర్డిటి వ్యవస్థాపకుడు దివంగత విన్సెంట్ ఫెర్రర్, అన్నే ఫెర్రర్ నేతృత్వంలో ఆర్డిటి డైరెక్టర్లు, సిబ్బంది ఎందరో అవిశ్రాంతంగా చేసిన కృషి ఫలితంగా ఆర్డిటి రెండు తెలుగు రాష్ట్రాల్లో సేవలందిస్తూ వస్తోంది. ముఖ్యంగా అనంతపురం, కర్నూలు, మహబూబ్ నగర్ తదితర జిల్లాల్లో ఆర్డిటి కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోంది.. ఈ ఏడాది ప్రారంభంలో ఆర్డిటికీ కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను రెన్యువల్ రెన్యువల్ చేయకపోవడంతో విదేశీ నిధులు ఆగిపోయాయి. ప్రధానంగా విదేశీ నిధుల ఆధారంగానే ఎన్నో సేవా కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఎం అనుమతులను నిలుపుదల చేయడంతో అభివృద్ధి కార్యక్రమాలు ఆగిపోయాయి. ప్రత్యేక ఏటా దాదాపు 400 మంది పేద విద్యార్థులను మెరిట్ ఆధారంగా ఉన్నత చదువులకు ఆర్డిటి అండగా నిలబడుతూ వస్తోంది. ఈ ఏడాది 800 నుంచి వెయ్యి మంది విద్యార్థులకు ఈ పథకం కింద అవకాశం ఇవ్వాలని ఆర్డిటి ఆలోచన చేసి సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో ఎఫ్ సి ఆర్ ఎ అనుమతులను నిలుపుదల చేయడంతో ఆ పథకాన్ని అమలు చేయలేమంటూ ఆర్డిటి పూర్తిగా నిలుపుదల చేయడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మిగతా 4 లో...

# ఉద్యోగులకు సెక్షన్లు కేటాయింపులో నిర్లక్ష్యం...!

## ఇది అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని పరిస్థితి




**అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త**

**బదిలీపై వచ్చిన ఉద్యోగులకు ఒకటి రెండు రోజుల్లో సెక్షన్లు కేటాయించాల్సిన బాధ్యత ఆ శాఖ జిల్లా అధికారిదే. కానీ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వలన బదిలీపై వచ్చిన ఉద్యోగులకు మూడు వారాలు తర్వాత సెక్షన్లు కేటాయించడం గమనార్హం.**

ఇటీవల ప్రభుత్వ సాధారణ ఉద్యోగుల బదిలీలు జరిగాయి. అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు శ్రీ సత్యసాయి జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు ఇక్కడికి బదిలీ అయ్యారు. బదిలీ అయిన ఉద్యోగులు ఈనెల 1వ తేదీ కొత్త స్థానాల్లో జాయిన్ అయ్యారు. కానీ సెక్షన్లు కేటాయించలేదు. మూడు వారాలు తర్వాత ఉద్యోగులకు సెక్షన్లు కేటాయిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

### జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉద్యోగులకు సెక్షన్లు కేటాయింపు :

సీనియర్ అసిస్టెంట్ బండారు శ్యామ్‌కుమార్‌కు ఏ-2 సెక్షన్ (డీఎస్సీ), ఏ-5 సెక్షన్ ( స్కూల్ అసిస్టెంట్ లాంగ్వేజెజ్ సర్వీసెస్), బి.సురేష్ కుమార్‌కు బి-5 సెక్షన్ (లాంగ్వేజ్ పండిట్స్ అండ్ పీఈటీ అండ్ సర్వీస్ మ్యాటర్), కె.శివ శంకర్‌రెడ్డికు సి-1 సెక్షన్ (పదో తరగతి పరీక్షల విభాగం), ఎం.చక్రధర్‌కు ఏ-3 సెక్షన (స్కూల్ అసిస్టెంట్ నాన్ లాంగ్వేజేస్), జూనియర్ అసిస్టెంట్ ఎస్. ఇలియాజ్ బాబాకు బి-2 సెక్షన్ (అకౌంట్), డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎం.వంశీబాబుకు బి-1 సెక్షన్ (ఎస్జీటీ సర్వీసెస్), జూనియర్ అసిస్టెంట్ కె.శివ కుమారికు బి-4 సెక్షన్ (ఎస్‌సిఆర్‌టి,ట్రైనింగ్స్, మెడికల్ బిల్స్), జూనియర్ అసిస్టెంట్ ఎస్.మారుతి నాయక్‌కు తపాల విభాగం (అవుట్‌వార్డు సెక్షన్ ), జూనియర్ అసిస్టెంట్ ఎస్.నాగ రాజుకు సి-5 సెక్షన్ (ఏపిఎంఎస్, ఎంటిఎస్, మున్సిపాలిటీ సరీసెస్), క్లర్క్ కం టైపిస్ట్ వి.శ్రీనివాసులుకు సి-2 సెక్షన్ (మైనర్ ఎగ్జామ్స్), టైపిస్ట్ ఎల్.సోనికు టైప్ వర్క్ ఆఫ్ ఏ, బి సెక్షన్ అండ్ అసిస్టెంట్ టూ ఏ-1 సెక్షన్, రికార్డు అసిస్టెంట్ ఎం.పవన్‌కుమార్‌కు తపాల సెక్షన్ (ఇన్‌వార్డు), డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎ.అఖిలకు అసిస్టెంట్ టూ బి-3 సెక్షన్ (ఎయిడెడ్ స్కూల్స్ సర్వీసెస్) కేటాయించారు.

### డీఈవో సీసీ బాధ్యతలు నుండి ముక్తియార్ తొలగింపు:

తాడిపత్రి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ముక్తియార్ అహ్మద్ గత డీఈవో బి.వరలక్ష్మి జాయిన్ అయినప్పటి నుండి డిప్యూటేషన్ మీద డీఈవో సీసీగా ఎడాదికి పైగా కొనసాగారు. అయితే ఆయన డిప్యూటేషన్‌ను రద్దు చేసి తిరిగి అదే పాఠశాలకు పంపిస్తూ డీఈవో ఎం.ప్రసాద్ బాబు మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేశారు.

### సరిపడా సిబ్బంది ఉన్నా...ఇద్దరు డిప్యూటేషన్ :

జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సరిపడా సిబ్బంది ఉన్నా ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లను డిప్యూటేషన్ వేసుకోవడం పలు విమర్శలకు దారి తీస్తుంది. తాజాగా జరిగిన బదిలీల్లో బుక్కపట్నం డైట్ కళాశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎం.వంశీబాబు ఉరవకొండ ప్రభుత్వ పాఠశాలకు బదిలీ అయ్యారు. అయితే జిల్లా విద్యాశాఖ అధికారులు అతన్ని వెంటనే జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి డిప్యూటేషన్ వేసుకోవడం జరిగింది. ఇతను గతంలో డైట్‌కు బదిలీ అయినప్పుడు కూడా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి డిప్యూటేషన్ వేసుకోవడం జరిగింది. ఇలా గత కొన్ని సంవత్సరాలుగా డిప్యూటేషన్ మీద జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్నారు. అంతే కాకుండా అనంతపురం పట్టణంలోని ఓ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ఎ.అఖిల కూడా జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి డిప్యూటేషన్ వేసుకోవడం జరిగింది.

### పదోన్నతులు కోసం ప్రదిక్షణలు :

జిల్లా విద్యాశాఖలో ఒక సీనియర్ అసిస్టెంట్, ఒక టైపిస్ట్ పోస్టు ఖాళీగా వుంది. నార్పల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న రికార్డు అసిస్టెంట్ పదోన్నతి (టైపిస్ట్) కోసం దాదాపు ఎడాదికి పైగా జిల్లా విద్యాశాఖ అధికారుల చుట్టు తిరుగుతున్నారు. పలు మార్లు లెటర్లు కూడా రాసివ్వడం జరిగింది. అలాగే పరీక్షల విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రామాంజినేయులు కూడా పదోన్నతి (సీనియర్ అసిస్టెంట్) కోసం గత కొన్ని రోజులుగా అధికారుల చుట్టు తిరుగుతున్నారు. కనీసం ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ రెండు పోస్టులను పదోన్నతులు ద్వారా భర్తీ చేయాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు.

# తల్లికి వందనం పథకం కింద ఎన్‌పిసిఐ, ఈకెవైసి తదితర అప్డేషన్ ప్రక్రియలు ఇబ్బందులు లేకుండా చేపట్టాలి

- బ్యాంకులు, పోస్టాఫీస్‌ల వద్ద రద్దీ కాకుండా చర్యలు తీసుకోవాలి - టెలీ కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త**

తల్లికి వందనం పథకం కింద ఎన్‌పిసిఐ, ఈకెవైసి వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి బ్యాంకులు, పోస్టాఫీస్‌ల వద్ద ఇబ్బందులు లేకుండా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శుక్రవారం తల్లికి వందనం పథకం కింద ఎన్‌పిసిఐ, ఈకెవైసి వివిధ రకాల అప్డేషన్ ప్రక్రియలకు సంబంధించి ఎల్‌డిఎం నరేష్‌రెడ్డి, వివిధ బ్యాంకుల జిల్లా కోఆర్డినేటర్లు, పోస్టాఫీస్ అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం కింద ఎన్‌పిసిఐ అప్డేట్ చేయాలని, ఈకెవైసి కావాలని, వివిధ రకాల అప్డేషన్ జరుగుతోందని, ఎవరైనా పిల్లలు, తల్లులు చనిపోతే అప్డేషన్ మిగిలిపోయిన వారు ఆ ప్రక్రియలు చేసుకుంటున్నారని, ఈ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి పిల్లలు, తల్లిదండ్రులు బ్యాంకులకు, పోస్టాఫీస్‌లకు వస్తున్నారన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్‌ల వద్ద ఎలాంటి రద్దీ కాకుండా సమయాలను నిర్వహించాలని, అవసరమైతే అదనపు సమయాన్ని కేటాయించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత బ్యాంకులు, పోస్టాఫీస్ అధికారులపై వుందని, ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బ్యాంకులు, పోస్టాఫీస్‌లను లీడ్ జిల్లా మేనేజర్ తనిఖీ చేయాలని, ఈ ప్రక్రియను ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలన్నారు. ఇందులో ఎలాంటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# మరింత సమర్థవంతంగా రెవెన్యూ సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్




విశ్రాంత డిప్యూటీ తాసిల్దార్ లను సన్మానిస్తున్న జిల్లా కలెక్టర్ , జెసి

**శ్రీ సత్యసాయి జిల్లా, జూన్ 20 , ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజలకు అత్యంత కీలకమైన రెవెన్యూ సేవలను రెవెన్యూ అధికారులు మరింత సమర్థవంతంగా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జరిగిన రెవెన్యూ దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా రెవెన్యూ అధికారి విజయసారథి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రెవెన్యూ ఉద్యోగి తమ విధులను భాద్యతగా నిర్వర్తించాలన్నారు. ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని అందుకొని ప్రభుత్వం అందిస్తున్న పథకాల లబ్దిని ప్రజలకు అందించాలన్నారు. రెవిన్యూ శాఖలో విపత్తునిర్వహణ ఒకభాగం అయ్యిందన్నారు. ప్రభుత్వం అప్పగించిన విధులను పారదర్శకంగా, సేవాభావమే లక్ష్యంగా పనిచేసి రెవెన్యూ శాఖ ప్రతిష్టను మరింత పెంచాలన్నారు. జేసి అభిషేక్ కుమార్ మాట్లాడుతూ.. రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనదని, ప్రజలకు చిత్తశుద్ధితో తమ సేవలను అందించాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయసారథి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు తమ బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. అనంతరం రెవిన్యూ శాఖలో సేవలందించిన విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్లు అశోక్ గుప్త, నారాయణ స్వామి లకు శాలువలతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జేసి అభిషేక్ కుమార్, డిఆర్వో విజయసారధిలకు రెవెన్యూ సిబ్బంది అభినందనలు తెలియజేస్తూ జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ రెడ్డి, రామసుబ్బయ్య, ఏట వెంకట నారాయణ, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

02ATP27_02ATP27.qxd 20-06-2025 PM 10:41 Page 1



# నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం

-కొందరు అధికారులు హాజరు కాకపోవడంతో సభ్యులు ఆగ్రహం
-సమావేశాలకు హాజరుకాని అధికారుల జాబితాను కలెక్టర్‌కు పంపుతామని ఎంపీడీవో వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ సూర్యనారాయణ

కంబదూరు, జూన్ 20, ప్రభాతవార్త

కంబదూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. ఎంపీపీ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో సమావేశం తూతూ మంత్రంగా కొనసాగింది. ఎంపీపీ లక్ష్మీదేవమ్మ, వైస్ ఎంపీపీ సోమశేఖర్ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య



సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు ,అధికారులు

సమావేశాలకు అధికారులు రాకపోవడంతో సమావేశాలు ఎందుకని మండిపడ్డారు. అధికారులు హాజరు కాకపోతే గ్రామాల్లోని సమస్యలను ఎవరికి చెప్పుకోవాలని ఎంపీటీసీలు, సర్పంచులు, ఆగ్రహం వ్యక్తం చేస్తూ సర్వసభ్య సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో ఎంపీడీవో సూర్యనారాయణ స్పందిస్తూ హాజరు కాని అధికారుల జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపుతామని తెలియజేశారు. రెవెన్యూ శాఖ, వ్యవసాయ, ఆర్ డబ్ల్యు ఏస్, పంచాయతీ రాజ్ శాఖ, విద్యాశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్, ఉపాధి హామీ, హార్టికల్చర్ ,ఆర్టీసీ తదితర అధికారులు తమ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. మండలాభివృద్ధి కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎంపీపీ తెలియజేశారు. సమావేశంలో మండల తహశీల్దార్ బాలకిషన్, ఎంపీడీవో సూర్యనారాయణ, అడ్మినిస్ట్రేషన్ అధికారి తిప్పయ్య,ఈఓఆర్డి గూడన్న గూడన్న, ఎంపీటీసీలు, సర్పంచులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా తహసీల్దార్ కార్యాలయం నందు రెవెన్యూ డే

బ్రహ్మ సముద్రం జూన్ 20 ప్రభాతవార్త



తాసిల్దార్‌ను సన్మానిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండల కేంద్రం నందు తహసీల్దార్ కార్యాలయం నందు తహసీల్దార్ సుమతి ఆధ్వర్యంలో రెవెన్యూ డే నిర్వహించబడింది ఈ కార్య క్రమంలో తహసీల్దార్ సుమతి. డిప్యూటీ తహశీల్దార్ శ్రీనాథ రెడ్డి.అర్ ఐ నాగిరెడ్డి.విఆర్ ఓ లు .సర్వేయర్ లు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా తహసీల్దార్ సుమతి నీ రెవిన్యూఅధికారులు డివిజన్ రెవిన్యూ అధ్యక్షుడు ఆర్ఐనాగిరెడ్డి శాలు వాతో సత్కరించారు.ఈసందర్భంగా తహసీల్దార్సుమతి ప్రసంగిస్తూ రెవెన్యూశాఖకు పరిపాలనకుప్రభుత్వం పునాదివేసిన దినమని రైతులు, ప్రజలు నిరంతర సేవలో మమేకమై పరిపాలన సాగించేఘనమైన రోజని తెలియచేశారు.ఈకార్యక్రమంలో రెవెన్యూఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పోలేపల్లి లో విత్తన వేరుశెనగ పంపిణీ

బ్రహ్మసముద్రం జూన్ 20 ప్రభాతవార్త



విత్తన వేరుశెనగ పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం పరిధిలోని పోలేపల్లి గ్రామంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి తేజ ప్రభుత్వం నుండి రాయితీ ద్వారా రైతులకు విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమం గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు సర్పంచ్ తో కలిసి రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తన పంపిణీ చేశారు.

# ఎమ్మెల్యే సురేంద్రబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణదుర్గం సైనిక అసోసియేషన్ అధ్యక్షులు

సైనిక కుటుంబాలకు అన్నివేళలా అండగా ఉంటానన్న ఎమ్మెల్యే అమిలినేని

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 20 ప్రభాతవార్త



ఎమ్మెల్యే సురేంద్రబాబుని శాలువా పూలమాలతో సన్మానిస్తున్న సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు

కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు నీ వారి నివాసం లో కళ్యాణదుర్గం నియోజకవర్గ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేని శాలువా పూలమాలవేసి సత్క రించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సేకూరి అమరనాథ్, వైస్ ప్రెసిడెంట్ దత్తయ్య, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్, సహాయ కార్యదర్శి నారాయణ స్వామి, సభ్యులు శ్రీనివాస మూర్తి జి రామాంజన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ ని సన్మానించిన బిజెపి నాయకులు

కనేకల్లు జూన్ 20 ప్రభాతవార్త

కణేకల్ మండల రెవెన్యూ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన నూతన తాసిల్దార్ బ్రమ్మయ్య ను మర్యాదపూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కురుభ తిప్పేస్వామి నాయకులు, ఈ సందర్భంగా మండలంలోని ప్రజలకు పారదర్శక పాలన అందించేందుకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలియజేశారు.తాసిల్దార్ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తానని, ప్రతి అభ్యర్థనను న్యాయంగా పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీజేపీ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కురువ తిప్పేస్వామి మీసాల రవి నాగభూషణం మల్లయ్య చౌదరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణులకు మలేరియా సోకితే తీవ్ర ప్రభావం చూపుతుంది

రాయదుర్గం జూన్ 20 ప్రభాతవార్త

దోమ కాటు వల్ల వచ్చే మలేరియా గర్భ వతి లో గర్భాశయం పెరుగుదల లేకపోవడం, అకాల ప్రసవం కావడం, తక్కువ బరువు కలిగి ఉన్న బిడ్డ జననము లేదా అబార్షన్ కావడం కావచ్చునని కావున గర్భవతులు దోమ కాటు కు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శాంతి నగర్ అర్బన్ వైద్యాధికారి డా అజార్ ఖాన్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలియజేశారు. మలేరియా మాసోత్సవాలు సందర్భంగా రాయదుర్గం అర్బన్ పరిధిలోను గౌడ లే ఔట్ లోని 1 వ సచివాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మలేరియాను మోసుకువెళ్ళే దోమలు తెల్లవారుతున్నప్పుడు లేదా చీకటి పడుతున్నప్పుడు వస్తాయనీ, ఆసమయంలో జాగ్రత్తగా ఉంటే సరిపోతుం దనీ, దోమలను తరిమి వేసేందుకు ఉపయోగపడే దోమారులను వాడాలనీ, పొడుగు చేతులున్న చొక్కాలు ధరించాలన్నారు. దోమతెరలు వాడాలని, మలేరియా దోమలు మురుగు నీటిలో గుడ్లు పెడతాయి కాబట్టి పరిసరాల ను శుభ్రంగా ఉంచుకోవాలి. ఎక్కడయినా మురుగునీరు బహిరంగంగా కనిపిస్తే, దానిమీద వేస్ట్ ఆయిల్ పొరలా చల్లాలనీ. ఇది గుడ్లను దోమలుగా ఎదగకుండా చేస్తుందన్నారు. జ్వరము వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రి లో చూపించుకోవాలన్నారు. జ్వరము కొరకు 14 రోజులు చికిత్స మలేరియాను పూర్తిగా నయము చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ లక్ష్మీ నరసమ్మ, హెల్త్ అసిస్టెంట్ లు ఎర్రి స్వామి, సూర్య నారాయణ, రవి రాజు మరియు హెల్త్ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయండి

యువకులు ఎంపీడీవోకు వినతి

అమరాపురం జూన్ 20 ప్రభాతవార్త



ఎంపీడీవోకు వినతి అందిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో ఇందిరమ్మ కాలనీలో దాదాపు 17 సంవత్సరాల నుండి డ్రైనేజీ వ్యవస్థ లేకుండా అధ్వాన్నంగా తయారైనదని కాలొనీ యువకులు ఎంపీడీవో రామారావుకు శుక్రవారం వినతి సమర్పించారు. ఈ సందర్భంగా లోకేష్, జియో హారీష్, విజయ్ తోపాటు యువకులు ఎంపీడీవోతో మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో వందలాది ఇండ్లు నిర్మాణం చేసుకున్నారని సీసీ రోడ్డు ఏర్పాటు చేశారు కానీ డ్రైనేజీ వ్యవస్థను అధికారులు మర్చిపోవడం ద్వారా ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నట్లు రోడ్డుపైనే మురికి నీరు ప్రవహిస్తుండటం ద్వారా దోమలు విపరీతంగా వృద్ధి చెంది ప్రజలునానా ఇబ్బందులు పడుతున్నట్లు, రోడ్లు పైనే మురికి నీరు ప్రవహిస్తుండడం ద్వారా దుర్వాసన వెదజల్లుతున్నట్లు వారి పేర్కొన్నారు. తక్షణం డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని వినతి సమర్పించారు. సత్వరమే మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఎంపీడీవో తెలిపినట్లు వారు పేర్కొన్నారు.

# యోగ తోనే ఆరోగ్యం ఆర్డిఓ జి వసంత బాబు

కళ్యాణదుర్గం రూరల్ జూన్ 20 ప్రభాతవార్త



యోగ కార్యక్రమంలో ప్రజలకు ఆసనాలు చేయిస్తున్న ఆర్డీవో జి వసంత బాబు

మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన యోగాంధ్ర కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆర్డీఓ వసంత బాబు. సర్పంచ్ శోభారాణి,ఉపసర్పంచ మల్లికార్జున, యోగామా స్టర్ నబీరసూల్, విఆర్ఓ జవహర్బాష,కార్యదర్శి నవీన్,,సచివాలయ సిబ్బంది,గ్రామస్థులతో కలిసి ఆర్డీఓ యోగాసనాలు చేసారు...యోగాతో అందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆర్డీఓ చెప్పారు..అలాగే శనివారం ప్రపంచ యోగాదినోత్సవంలో అందరూ భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

రాయదుర్గం జూన్ 20 ప్రభాతవార్త

భవన నిర్మాణం కార్మికుల రక్తాన్ని పిలిచే పని గంటల లేబర్ కోడ్లను రద్దు చేయాలని సిపిఐ తాలూకా కార్యదర్శి నాగార్జున పేర్కొన్నాను. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10గంటలుపని విధానాన్ని విరమించుకో వాలని ప్రస్తుత రాష్ట్ర కూటమిప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని కార్మికులకు 10 గంటలకు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం దారమన్నారు ఈ నిర్ణయాన్ని సిపిఐగా మేము పూర్తిగా వెతిరేకిస్తున్న తెలిపారు.ఎన్నో కష్టాలతో. పోరాటాలతో ప్రాణ త్యాగాలతో తెచ్చుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని ప్రభుత్వం మొన్న జరిగినటువంటి మంత్రివర్గంలో 10 గంటల పెంచుతూ కార్మికులకు. కర్షకులకు పని గంటలు పెంచి శ్రమ దోపిడి చేయించేందుకు నిర్ణయం తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా ఖండిస్తున్నాం. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు మొన్నటికి మొన్న విశాఖ ఉక్కు పరిశ్రమలో ప్రత్యక్షంగా 40,000 మంది. పరోక్షంగా 40 వేల మంది మొత్తం 80,000 మంది ఉపాధినిస్తున్నటువంటి విశాఖ ఉక్కు పరిశ్రమ లో 4500 మందిని పక్కకు పెట్టడం జరిగింది 1500 మందిని ఆలెడీ విధుల నుండి తొలగించారు మూడు వేల మందిని తొలగించే ప్రయత్నం చేయడం దారుణంగా ఉన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు ఏపీ రైతు సంఘం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి తేజ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల భూమిని అక్రమంగా ఆక్రమణ

చెన్నేకొత్తపల్లి, జూన్ 20 ప్రభాతవార్త



పాత్రికేయులతో మాట్లాడుతున్న బాధితులు

శ్రీ సత్య సాయి జిల్లా చెన్నైకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామానికి చెందిన ఎరుకల శంకర్ అనే గిరిజన రైతుకి చెందిన, భూమిని, బుల్లెట్ కంపెనీ యాజమాన్యం అక్రమంగా ఆక్రమణ చేసుకున్నారని గిరిజన రైతు, శుక్రవారం పాత్రికేయులతో తనకు జరిగిన అన్యాయాన్ని తెలియజేశారు. న్యామద్దల గ్రామానికి చెందిన ఎరికల శంకర, తనకున్న పొలం 192/8 సర్వే నంబర్ నందు గల 3.20 సెంట్లు పైకి 21 సెంటు భూమిని రైతు ప్రమేయం లేకుండా దౌర్జన్యంగా ప్రముఖ బుల్లెట్స్ కంపెనీ వారు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు, ఈ భూమి విషయంపై రైతు గత రెండు మూడు సంవత్సరాల నుంచి నేను ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నానని, ప్రభుత్వ అధికారుల దృష్టికికూడ తీసుకు వెళ్లడం జరిగిందని ప్రభుత్వం వారు మొత్తాన్ని సర్వే చేయించి నీభూమి ఇక్కడ ఉంది అని చూపించారు. కాని అది కంపెనీ మధ్యలో ఉండటం వల్ల కంపెనీ వారు నాభూమిలోకి రాకపోకలులేకుండా అడ్డగిస్తున్నారని, సెక్యూరిటీల చేత బెదిరిస్తున్నారని, కంపెనీ వారు సంప్రదింపులు పేరుతో నన్ను ఎన్నో సార్లు కంపెనీ వారి హెడ్ ఆఫీస్ అనంతపురంకి పిలిపించుకొని అక్కడ నన్ను అవమానించి వెనక్కి పంపారు, నా భూమి నాకు ఇవ్వమని అడిగితే వారు బెదిరింపులకు దిగుతున్నారని రైతు వాపోయారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నా స్థలం నాకు ఇప్పించాలన్నారు, నాకు మరెక్కడ భూములు, లేవు కావున మా భూమి నాకే ఇప్పిస్తే అక్కడ షెడ్డు వేసుకుని పాడి ఆవులు పెంచుకుని, నా కుటుంబాన్ని పోషించుకుంటానని తెలియజేశారు.

# ఘనంగా వైసీపీ నేత జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న కొండూరు వేణుగోపాల్రెడ్డి

హిందూపురం జూన్ 20 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఇకనుంచి వైసీపీలో జోరుగా రాజకీయ కార్య కలాపాలు నిర్వహించాలని భావిస్తున్న ఆయన ఈసారి బర్త్ డే వేడుకలు అదేపనిగా భారీ ఎత్తున నిర్వహించడం ఆ పార్టీలో చర్చనీయాంశమైంది. హిందూపురం శివారు ప్రాంతంలోని ఓ తోటలో నిర్వహించిన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చారు. పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి, ఆర్కే ఖలీల్, మధుమతి రెడ్డి, కోటిపి హనుమంత రెడ్డి, ఆనంద రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేటీ శ్రీధర్, కౌన్సిలర్లు మారుతీ రెడ్డి, జయప్ప, నీలూరి వెంకటరాముడు, నారాయణస్వామి, శెట్టిపల్లి జగన్, రాజారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# హుండీ డబ్బులు లెక్కింపు

డి. హిరెహాళ్, జూన్ 20, ( ప్రభాతవార్త)



హుండీ డబ్బులు లెక్కిస్తున్న దృశ్యం

ప్రసిద్ధి చెందిన మురిడి ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు సమర్పించుకున్న హుండి డబ్బులను దేవదాయ శాఖ ఈవో నరసింహా రెడ్డి, పర్యవేక్షణ అధికారి బాబు ల ఆధ్వర్యంలో ఉండి డబ్బులను లెక్కించారు. శుక్రవారం డి. హిరెహాళ్ మండల పరిధిలోని గుడి ఆంజనేయస్వామి దేవాలయంలో ఆలయ భక్తమండలి సభ్యులు, భక్తుల సమక్షంలో స్వామి వారి ఆలయంలోని ఐదు హుండీలను లెక్కించగా రూ.14,18,318లు భక్తుల ద్వారా స్వామివారికి ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. హుండీ డబ్బులను స్థానిక యూనియన్ బ్యాంకు లో స్వామివారి ఖాతాలో జమచేసి స్వామి వారి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేయనున్నట్లు ఈవో చెప్పారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో గ్రామ సర్పంచ గంగప్ప, ఎంపీటీసీ గంగాధర,పోలీసులు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, బీసీ నాగరాజు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# యోగాంధ్ర లో పాల్గొందాం రండి

డి.హిరెహాళ్, జూన్ 20, ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్రాను నిర్వహిస్తున్నాం అందరూ పాల్గొని విజయవంతం చేద్దామని డి. హిరెహాళ్ ఎంపీడీవో దాస్ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మండల ప్రజా పరిషత్ కార్యాలయం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ యోగేంద్ర కార్యక్రమాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ యోగాంధ్ర కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది, సచివాలయం కార్యదర్శిలు, సిబ్బంది, మండల స్థాయిలోని ప్రజా ప్రతినిధులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రాష్ట్ర పాలనలో రెవెన్యూ శాఖ కీలకం

-రెవిన్యూ డే కార్యక్రమంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, జూన్ 20 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

రాష్ట్ర పాలనలో రెవెన్యూ శాఖ కీలకమైనదని లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం రెవెన్యూ కార్యాలయం ఆవరణలో రెవెన్యూ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తహశీల్దార్ సౌజన్యలక్ష్మి మాట్లాడుతూ క్రీస్తుపూర్వం శాతవాహనుల కాలం నుండి బ్రిటిష్ పాలకుల వరకు రెవిన్యూ శాఖ దేశంలో కీలకంగా వ్యవహారించిందన్నారు. దేశానికి ప్రధాన ఆదాయ వనరు అన్నారు. దేశస్థాయి నుండి గ్రామస్థాయి వరకు రెవిన్యూ శాఖ విస్తరించి వుందన్నారు. కీలకమైన భూములకు సంబంధించిన వివరాలు రెవిన్యూ శాఖ వద్దనే వున్నాయన్నారు. దేశంలో రెవెన్యూ శాఖ పటిష్టంగా నడుస్తోందని, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని తహశీల్దార్ పేర్కొన్నారు. ప్రాచీన కాలంలో రెవెన్యూ శాఖ పనితీరును ఉదాహరణలతో తహశీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ కుమారస్వామిరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమీల, విఆర్ఒలు, విఆర్ఏలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

# పదవుల పట్టాభిషేకం కార్యక్రమానికి తరలిన లేపాక్షి వైకాపా నేతలు

లేపాక్షి, జూన్ 20 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

హిందూపురం పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక అధ్యక్షతన శుక్రవారం జరిగిన పదవుల పట్టాభిషేకం కార్యక్రమానికి లేపాక్షి వైకాపా నేతలు తరలి వెళ్లారు. మండల ఉపాధ్యక్షులు ఆంజనరెడ్డి, కన్వీనర్ నిసార్అహమ్మద్‌ల ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ప్రజల్లో శాశ్వతంగా నిలిచిపోయిందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి వైకాపా కార్యకర్త సైనికుడిలా పోరాడి పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ద్విచక్ర వాహనాల్లో పదవుల పట్టాభిషేకం కార్యక్రమానికి తరలివెళ్లారు. తరలి వెళ్ళిన వారిలో లేపాక్షి మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో వున్నారు.

# యోగ డే కార్యక్రమం విజయవంతం చేయండి

- మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్

పుట్టపర్తి టౌన్, జూన్ 20, ప్రభాతవార్త

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ సచివాలయాల సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మా, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్డిఓ సువర్ణ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 6:30 గంటలకు ఉజ్వల సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద నాలుగు రహదారుల వద్ద యోగ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు 2 కోట్ల మంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత తో పాటు ఆరోగ్యంతో ఉండవచ్చన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని శాఖల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఒకరోజు ఒక గంట పాటు యోగ చేయడం అలవర్చుకుంటే మనిషి ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ సమావేశంలో సచివాలయాల, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉరవకొండలో ఘనంగా రెవెన్యూ దినోత్సవం

-తొలి తహశీల్దార్ కంచెర్ల గోపన్న, తొలి కలెక్టర్ సర్ థామస్ మన్రోకు నివాళులు -ఉద్యోగులను ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందించిన తహశీల్దార్



కంచర్ల గోపన్న, సర్ థామస్ మన్రో చిత్రపటాలకు పూజలుచేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఉరవకొండ, జూన్ 20 ప్రభాతవార్త

ఉరవకొండ మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవం ఘనంగా జరిగింది. తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా సిబ్బందితో కలిసి తొలి తహశీల్దార్ కంచెర్ల గోపన్న, దత్త మండలాల తొలి కలెక్టర్ సర్ థామస్ మన్రో చి త్రపటాలకు పూజలు నిర్వహించారు.



విశ్రాంత సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

అనంతరం ఉద్యోగులు, కార్యాలయ సిబ్బందితోపాటు విశ్రాంత సీనియర్ అసిస్టెంట్ చంద్రశేఖర్‌గౌడ్‌ను శాలువాలుకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో రెవెన్యూ వ్యవస్థ అత్యంత కీలకమైనదని ఈ వ్యవస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి బాధ్యతగా ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించాలన్నారు. అత్యాధునిక సంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకెళ్లాలని అప్పుడే సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించడానికి వీలుంటుందన్నారు. ప్రకృతి వైపరిత్యాలు, విపత్తులు సంభవించినపుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి ఆస్తి, ప్రాణ నష్టాలను నివారించి సహాయ, పునరావాస చర్యలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. భూమి సమస్యలు వచ్చినపుడు పక్షపాతం లేకుండా అర్హులకు న్యాయం జరిగేలా వ్యవహరించాలని అప్పుడే ప్రజల మన్ననలు అందుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భోగనగౌడ, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ వర ప్రసాద్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్, మండల సర్వేయర్ రత్నాకర్‌బాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఏఎస్‌వో హైమావతి, కార్యాలయ సిబ్బంది, వీఆర్‌వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# 50 శాతం సబ్సిడీతో పాడి రైతులకు దాణా

-పంపిణీ చేస్తున్న టిడిపి, బిజెపి, మండల కన్వీనర్లు దేవర రామ్మోహన్, కూచి రాము

తాడిమర్రి జూన్ 20 (ప్రభాతవార్త)



పాడి రైతులకు సబ్సిడీ దాణా బస్తాలు అందజేస్తున్న కూటమి నాయకులు

కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందని అందుకు అనుగుణంగా పాడి పరిశ్రమపై ఆధార పడి జీవించే రైతులకు పశువుల షెడ్లను మంజూరు చేయడం తో పాటు పాడి పశువులకు నాణ్యమైన పోషకాలతో కూడిన దాణా పంపిణీ చేయడం జరుగుతోందని మండల తెలుగుదేశం పార్టీ మరియు బిజెపి మండల కన్వీనర్లు కూచి రామ్మోహన్, దేవర రామ్మోహన్ లు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశువుల ఆసుపత్రిలో సుమారు 160 మంది పాడి రైతులకు 50 శాతం సబ్సిడీతో దాణా ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమం కోసం 1110,రూపాయలు విలువ గల50,కిలోల దాణా ప్యాకెట్లను 555 రూపాయలకే పంపిణీ చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్లు గురునాథ్ రెడ్డి, యూనస్, టిడిపి నాయకులు ఆల్లె పక్కిరా రెడ్డి, కె.పిరంగయ్య తెలుగు యువత అధ్యక్షులు ఎర్రమల భాస్కర్ గౌడ్, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పక్కిరిగాళ్ళ గణేష్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆరువేటి ఆనంద్, బిల్లే చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

-ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి



ఐసిడిఎస్ పిడి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, జూన్ 20 ప్రభాతవార్త

సమాజ పురోభివృద్ధిలో చట్టరీత్య నేరమైన బాలవివాహాలు అరికట్టేందుకు పాస్టర్లు,, పురోహితులు, ఖాజీలు వాటిని నిరోధించేందుకు సహకరించాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమణి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు వక్తలు మాట్లాడుతూ చట్టరీత్య బాల్య వివాహాల నిరోధనకు అన్ని సంబంధిత విభాగాల అధికారులు, సిబ్బంది సంయుక్తంగా భాగస్వాములై వాటిని అరికట్టాలని కోరారు. తదుపరి బాల్య వివాహాల పట్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుణ్యవతి, సిడిపిఓ భారతి, డిసిపిఓ మంజునాథ్, ఎంపిడిఓ ప్రభాకర్‌నాయక్, సంబంధిత అధికారులు చంద్రకళ, రమాదేవి, నాగలక్ష్మి, అనిత, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలైన అర్పిస్తాం ముసలమ్మ తల్లి దేవాలయం స్థలాన్ని కాపాడుకుంటాం

## - బుక్కరాయసముద్రం గ్రామస్తులు

బుక్కరాయసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం గ్రామంకోసం ప్రాణత్యాగం చేసి గ్రామాన్ని నిలబెట్టిన గ్రామ దేవత శ్రీ ముసలమ్మ తల్లి దేవాలయం స్థలాన్ని కాపాడుకొనుటకు ప్రాణాలైన అర్పిస్తాం దేవాలయం స్థలాన్ని కాపాడుకుంటామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. శుక్రవారం బుక్కరాయసముద్రం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ ముసలమ్మ తల్లి దేవాలయం వద్ద ఆలయ కమిటి సభ్యలు, గ్రా మస్తులు ఆత్మీయసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగ భక్తులు మాట్లడుతూ 400 ఏళ్ళ చరిత్ర కలిగిన అమ్మవారి ఆలయ స్థలాన్ని తప్పుడు పత్రాలతో కాజేయాలని చూడటం దుర్మార్గమని గ్రామస్తు ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మ వారి ఆలయం ముందు చేరి ఆలయాన్ని ముసలమ్మ తల్లి స్థలా న్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా భక్తులు ,గ్రామ స్తులంతా ఐకమత్యమై ఉమ్మడిగా పోరాటాం చేస్తామని స్పష్టం చేశారు. ముసలమ్మ తల్లి స్థలాలతో పెట్టుకున్న వాళ్లకి పుట్టగతులు ఉండవని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఏ ఒక్కరి కోసమో పోరాటం కాదని ముసలమ్మ తల్లి ,బుక్కరాయ సముద్రం గ్రామస్తుల కోసమేనని స్పష్టం చేశారు. ప్రజాప్రతి నిధులకు, ప్రభుత్వ అదికారులకు కూడ దశలవారిగా వినతి పత్రాలు ఇస్తూ నిరసన కార్యక్రమాలు చేపడుతా మన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త సుశీలమ్మ, సూర్యనారాయణరెడ్డి, పోడరాళ్ళ రవీంద్ర, అశోకుమార్, సాకే రామక్రిష్ణ, నం దినేని మల్లి, పురుషో త్తం, లక్ష్మినారాయణ, రామక్రిష్ణరెడ్డి, జాహ్నవి రెడ్డి ,కాల్వ నారాయణ స్వామి, శేషానందరెడ్డి, రాజేష్కుమార్‌రెడ్డి, శారద, పెద్దబా బాయ్య భక్తులు గ్రామస్తులు తదితిరులు పాల్గొన్నారు.



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న గ్రామస్తులు



భక్తులకు అన్నదానం చేస్తున్న ఆలయ కమిటీ సభ్యలు

# ఇద్దరు దొంగలు అరెస్ట్ - రూ. ౦౯ లక్షలు విలువచేసే బంగారు నగలు స్వాధీనం

అనంతపురం రూరల్ జూన్ 20 ప్రభాతవార్త:

పగటిపూట ఇళ్లల్లో దొంగతనాలు చేసే వీరిని అరెస్ట్ చేసిన అనంతపురము రూరల్ పోలీసులు ఇంటికి తాళాలు వేసిన ఇళ్లే టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడి. జల్సాలకు వెళ్ళి అప్పులపాలై దొంగలుగా అవతారమెత్తి పోలీసులకు చిక్కిన వైనం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి అరెస్టు, తదితర వివరాలు వెల్లడించిన సి.ఐ ఎన్ శేఖర్ అరెస్ట్ అయిన నిందితుల వివరాలు, చిన్న బాబు, వయస్సు 28 పాపంపేట, అనంతపురము రూరల్ మండలం, అరికిచెర్ల రామ్ మోహన్, వయస్సు 42 సంలు., దోసలకుడి గ్రామం, గుంతకల్లు మండలం నిందితుల నుండి స్వాదీనం చేసుకున్న సొత్తు వివరాలు: ఒక బంగారు చిన్న నల్లపూసల దండ సుమారు 10 గ్రాములు, ఒక బంగారు పెద్ద నల్ల పూసల దండ, 25 గ్రాములు ఒక చిన్న పిల్లల బంగారు బ్రాస్లేట్ 5 గ్రాము లు, నాలుగు చిన్న పిల్లల బంగారు గాజులు సుమారు 40 గ్రాములు, బంగారు జుంకి కమ్మల సెట్ సుమారు 9 గ్రాములు, ప్రస్తుతం అరెస్టయిన ఇద్దరిలో చిన్న బాబు తండ్రి చిన్న వయసులో చనిపోయాడు. తండ్రి లేక పోవడం, సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల చిన్నప్పటి నుండే వ్యసనాలు, జల్సాల బాటపడ్డాడు. వీటి కోసం ఎలాగైనా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని దొంగతనాలకు అలవాటుపడ్డాడు. ఈక్రమంలో 2024 సంవత్సరంలో మోటారు సైకిళ్ళు, చిల్లర దొంగతనములు మరియు ఎటిఎం సెంటర్ల లో చొరబడి ఎటిఎంలు పగుల గొట్టి అందులో వున్న డబ్బులు దొంగతనము చేసిన కేసులలో నిందితుడిగా వున్నాడు. జైలులో వున్న సమయంలో మర్డర్ కేసులో ముద్దాయిగా జైలులో వున్న రామ్ మోహన్ పరిచయం కావడంతో జైలు నుండి బయటకు వచ్చిన తరువాత వారి జల్సాలకు డబ్బు అవసరము అయ్యి, చేసిన అప్పులు తీర్చ డానికి ఓ వి ఆర్ కాలనీలో వున్న టీచర్ ఆంజినేయులు ఇం టిలో ఎవ రూ లేని సమయంలో పట్ట పగలు దొంగతనం చేశారు. అరెస్టు ఇలా.. అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉత్తర్వుల మేరకు, అనంత పురము రూరల్, వెంకటేశులు పర్యవేక్షణలో, అనంతపురము రూరల్ సీఐ ఎన్.శేఖర్ గారికి రాబడిన సమాచారము మేరకు వారి సిబ్బ ందితో కలసి కళ్యాణదుర్గం అనంతపురము రోడ్, సెయింట్ ఆన్స్ స్కూల్ దగ్గర ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.



దొంగల వివరాలను వెల్లడిస్తున్న సీఐ శేఖర్.



దొంగలించిన బంగారు ఆభరణాలు.

**అనంతపురము రూరల్ పోలీసులకు ప్రశంస :** అనంతపురము రూరల్ మండలంలో పట్టపగలు దొంగతనం చేసిన ఇద్దరు నిందితులను చాకచక్యంగా పట్టుకుని హౌస్ బ్రేకింగ్ కేసును ఛేదించిన అనంతపురము రూరల్ సి.ఐ ఎన్.శేఖర్, వారి బృందాన్ని జిల్లా ఎస్పీ జగదీష్ అభినందించారు.

## గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద అమ్మాయిలకు పెళ్లి కానుక

అనంతపురం కల్చరల్, జూన్ 20, ప్రభాతవార్త

గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ద్వారా పేదల సేవలో తన అసాధారణ కృషిని కొనసాగిస్తూ, శుక్రవారం నాడు ముగ్గురు పేదింటి అమ్మాయిల పెళ్లి కోసం ముడి సరుకులను అందజేసింది. ఒక్కొక్కరికి రూ.7500 విలువైన ఈ సరుకులు, వారి కలల పెళ్లిని సాకారం చేయడానికి ఉద్దేశించబ డ్డాయి. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రెసిడె ంట్ హాజీ జిలాన్ భాషా మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ సేవలో భాగస్వామ్యం కావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త అలీమ్ భాయ్ పాల్గొని, ట్రస్ట్ యొక్క సేవా సంకల్పాన్ని ప్రశంసించారు. పేద అమ్మాయిల పెళ్లి కలలను నిజం చేయడం మా ట్రస్ట్ యొక్క ప్రధాన లక్ష్యం. ఈ సేవలో మీ మద్దతు మాకు మరింత బలాన్ని స్తుంది, అని ఆయన అన్నారు.



ముడి సరుకులు అందజేస్తున్న దృశ్యం

## భార్యాపిల్లలు కనిపించడంలేదని ఫిర్యాదు

అనంతపురం కల్టెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త

భార్యాపిల్లలు కనిపించడం లేదని అనంతపురం నగరంలోని ఆర్‌కె నగర్‌కు చెందిన కొల్లా కిరణ్‌కుమార్ మూడవ పట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశా డు. వివరాలు ఇలా వున్నా యి. భార్య అమరవాణి గురువా రం భర్త కొల్లా కిరణ్‌కుమార్‌తో గొడవపడింది. దీంతో ఇంటిలో ఎవరూ లేని సమయంలో అమర వాణి తన ఇద్దరు పిల్లలైన కుమా రుడు కె.రిత్విక్‌కుమార్, కుమార్తె కె.పూజశ్రీతో పాటు లగేజ్ బ్యాగ్ సర్దుకుని ఆటోలో ఎక్కడికో వెళ్లిపోయింది. గాలించినా ఆచూకి తెలియలేదు. దీంతో భర్త కొల్లా కిరణ్‌కుమార్ మూడవ పట్టణ పోలీసుస్టే షన్‌లో ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఆచూకి తెలిసిన వారు మూడవ పట్టణ సిఐ 9490618 679, ఎస్ఐ 934691 7115 నెంబర్లకు తెలపాలని మూడవ పట్టణ సిఐ శాంతిలాల్ తెలిపారు.



అమరవాణి, పిల్లల ఫైల్‌ఫోటో

## బుక్కరాయసముద్రం తహశీల్దార్‌గా శ్రీధర్‌మూర్తి

బుక్కరాయసముద్రం జూన్ 20 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం నూతన తహశీల్దార్‌గా శ్రీధర్ మూర్తి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బుక్కరాయసముద్రంలో పనిచేస్తున్న తహశీల్దార్ పుణ్యవతి బదిలీ పై గుత్తి మండలానికి వెళ్లడంతో పామిడి మండల తహశీల్దార్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌మూర్తి మండలానికి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుకొని పరిష్కరిస్తామన్నారు.



శ్రీధర్‌మూర్తి

## ఇన్‌చార్జ్ తహశీల్దార్, ఎంపిడిఓలకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు



ఇన్‌చార్జ్ తహశీల్దార్‌ను సన్మానిస్తున్న టిడిపి నేతలు



ఎంపిడిఒను సన్మానిస్తున్న టిడిపి నేతలు

యల్లనూరు, జూన్ 20 ప్రభాతవార్త

ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఇన్‌చార్జ్ తహశీల్దార్ రాము, ఎంపిడిఓ కరుణసాగర్‌లను శుక్రవారం టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినే యులు, టిడిపి నాయకులు శాలువాలు, పూలమాలలతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కుళ్లాయప్పనాయుడు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌నాయుడు, మోహన్‌నాయుడు, భైరవ, దొడ్లో హనుమయ్య పాల్గొన్నారు.

## గంపమల్లయ్య స్వామి దేవాలయంలో చోరి

బుక్కరాయసముద్రం, జూన్ 20 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పోలీసుస్టేషన్ పరిదిలోని కొర్రపాడు గ్రామంలో ఉన్న శ్రీ గంపమల్లయ్య స్వామి దేవాలయంలో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు దేవాలయంలో బీగాలు పగలగొట్టి ఆలయంలోకి ప్రవేశించి చోరి చేసినట్లు దేవాలయం పూజారి రామలింగా పోలీసులకు తెలి పారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సంఘ టనలో స్వామివారికి చెందిన 20తులాల వెండి కవచం ను దొంగలించినట్లు తెలిపారు. పోలీసులు పూజారి రామలింగ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తుచేస్తున్న సిఐ పుల్లయ్య తెలిపారు.



చోరికి గురైయిన స్వామి వారి వెండి కవచం

## అసాంఘిక శక్తులపై చర్యలు తీసుకోండి

### - సిఐకి ఫిర్యాదు చేసిన టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్‌నాయుడు

తాడిపత్రిటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలనే చూసే అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖం నాయుడు తాడిపత్రిరూ రల్ సిఐ శివగంగాధర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సోమశేఖర్‌నాయుడు మాట్లాడు తూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీరు చాలా అధ్వానంగా వుందని, జగన్ పర్యటనలో ఒక సైకో యువకుడు రప్పా రప్పా అని పీకలను నరికేస్తామని ప్లకార్డులు ప్రదర్శిస్తే ఖండించాల్సింది పోయి, సమర్థిస్తారా అని ప్రశ్నించారు. నాయకుడు ప్రవర్తించే తీరు ఇదేనా అని నిలదీశారు. ఆ మాటలను వెనక్కి తీసుకొని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు జగన్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 2029లో వైసిపి వచ్చిన వెంటనే గంగమ్మతల్లి జాతరలో వేట తలలు నరికినట్లు రప్పా రప్పా నరుకుతాం ఒక్కొక్కడిని అని వున్న ప్లకార్డులను ముగ్గురు వైసిపి కార్యకర్తలు పట్టుకున్నారని ఆ ప్లకార్డులు ప్రదర్శించినవారిపై చర్యలు తీసుకొని మరోసారి ఇలాంటి చర్యలు పునరా వృతం కాకుండా కఠినంగా శిక్షించాలని సిఐకి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హజీవలి, హనుమాన్‌నాయక్, కాశీంవలి, తదితరులు పాల్గొన్నారు.



సిఐకి వినతిపత్రం అందచేస్తున్న సోమశేఖర్‌నాయుడు

## ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాము

యల్లనూరు, జూన్ 20 ప్రభాతవార్త

యల్లనూరు మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా రాము బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శేషారెడ్డి బదిలీపై శింగనమలకు వెళ్లారు. ఆయన స్థానంలో ఉరవకొండ డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న రామును యల్లనూరు మండల ఇన్‌చార్జ్ తహశీల్దార్‌గా నియమించారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో వుంటూ భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలియచేశారు.



ఇన్‌చార్జ్ తహ శీల్దార్ రాము బాధ్య తలు చేపట్టిన దృశ్యం

## గుండెపోటుతో మాజీ సర్పంచు మేక విశ్వనాథ్‌రెడ్డి మృతి

తనకల్లు, జూన్ 20 ప్రభాతవార్త

మండలంలోని ఈతోడు పంచాయతీ వైసిపి సీనియర్ నాయకులు, మాజీ సర్పంచు మేక విశ్వనాథ్‌రెడ్డి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కదిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త బిఎస్ మక్బుల్ అహమ్మద్, వైసిపి నాయకులు శుక్రవారం మేక విశ్వనాథ్‌రెడ్డి స్వగృహానికి చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు మండల కన్వీనర్ మబ్బు అశోక్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మక్బుల్ అహమ్మద్

## యల్లనూరు ఆర్‌ఐగా విజిత బాధ్యతలు

యల్లనూరు, జూన్ 20 ప్రభాతవార్త

యల్లనూరు ఆర్‌ఐగా విజిత శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఆర్‌ఐ చిన్ననారాయణమ్మ పుట్లూరుకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో బత్తలపల్లిలో విధులు నిర్వహిస్తున్న విజిత బాధ్యతలు చేపట్టారు.

## కూడేరు తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా రెవిన్యూ దినోత్సవం

కూడేరు, జూన్ 20 ప్రభాతవార్త

రెవెన్యూ దినోత్స వం సందర్భంగా శుక్రవారం కూడేరు మండల కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది ఉత్సా హంగా పాల్గొన్నారు. రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అందించే సేవల ప్రాముఖ్యతను ఈ సందర్భంగా వక్తలు వివరించారు. భూమి రికార్డుల నిర్వహణ, పన్నుల వసూలు, ప్రభుత్వ సం క్షేమ పథకాల అమలులో రెవెన్యూ సిబ్బంది పాత్ర కీలకమని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమం రెవెన్యూ సిబ్బందికి ఆత్మీయ కలయి కకు వేదికగా నిలిచింది, వారి సేవలను గుర్తించి అభినంది ంచారు. అలాగే రెవిన్యూ డిపార్ట్మెంట్లో ఆర్ఐ గా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన అండ్లగురప్పకు రెవిన్యూ దినోత్స వం సందర్భంగా శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ విజయభాస్కర్ రెడ్డితో పాటు మండల సర్వేయర్ అయేషా మరియు మండలంలోని పలు గ్రామాల గ్రామ రెవిన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్ లు, గ్రామ రెవెన్యూ సహాయకులు మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడు తున్న రీ సర్వే డిప్యూటీ తహశీల్దారు ప్రసాద్

## కార్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వేరుశెనగ విత్తన పంపిణి

కూడేరు, జూన్ 20 ప్రభాతవార్త

మండలంలో స్వశక్తి రైతు సంఘం ఏర్పాటు చేసి 14 సంవత్సరాలు పూర్తయ్యింది. ఈ సంఘం తరపున వ్యవసాయ శాఖ వారి సహకారంతో ఎన్ఎంఈఓఎస్ పతకం ద్వారా సంఘంలో వున్నటువంటి 264 మంది రైతులకి టీసీజిఎస్ 1694 రకం వేరుశెనగ విత్తనకాయలు రైతులకి ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయశాఖ జిల్లా అధికారి ఉమా మహేశ్వరమ్మ హాజరై రైతులకి వ్యవసాయంలో మెలుకువలు, పలు సూచనలు తెలియజేశారు. సంస్థలో బై బ్యాక్ అగ్రిమెంట్ చేసుకొని ఉన్న రైతులు పంట పండించినపుడు రైతులు విత్తనకాయల్ని సంఘానికి తిరిగి ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఓ శుభకర్, ఏఈవో రఘు, విఏఏలు జయప్రకాష్, శ్రీలత, రెడ్డిప్రసాద్, బాస్కర్ నాయక్, కూడేరు టీడీపీ మండల కన్వీనర్ మురళి, నాయకులు జయప్రకాష్ గౌడ్, సర్పంచ్ లలిత మ్మ, కొర్రకోడు రామాంజనేయులు కుళ్లాయప్ప, బొజ్జన్న, బాట వెంకటేష్, శ్రీధర్ నాయుడు, మలోబులు రైతు సం ఘం సీఈవో నిర్మలా రెడ్డి, అమర్‌నా థ్‌రెడ్డి, బాస్కర్, తఢితరులు పాల్గొన్నారు.



వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేస్తున్న దృశ్యం

## నూతన ఏడిను మర్యాద పూర్వకంగా కలిసిన జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యూనియన్ నాయకులు

అనంతపురం, జూన్ 20 ప్రభాతవార్త బ్యూరో

శ్రీ సత్య సాయి జిల్లా నూతన ఏడిగా పదవి బాధ్యతలు చేపట్టిన పి వేణుగోపాల్ రెడ్డి, డివిజినల్ పిఆర్ఓ మస్తాన్ ఏవీఎస్ బి ఓబుల్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి వారికి దుశ్శాలతో మెమెంటోలతో సత్కరించారు. ఏపీ స్మాల్ అండ్ మీడియా డైలి న్యూస్ పేపర్స్ అసోసియేషన్ నాయకులు, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ యూనియన్ నాయకులు (జాప్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అనిల్ కుమార్ రెడ్డి, పుట్టపర్తి సమాచారం ఎడిటర్ గోగుల చక్రపాణి, పత్రికా విలేకరులు అమ్మినేని రాజేంద్రప్రసాద్, జి.వెంకటేష్, శ్రీ సత్య సాయి జిల్లా జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) యూనియన్ జిల్లా అధ్యక్షులు సద్దల ఆది నారాయణ, జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) ధర్మవరం డివిజన్ అధ్యక్షులు దాసరి సురేష్ తదితర్లులు పాల్గొన్నారు.

## ఖాళీ సీట్లకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని అంబేద్కర్ గురుకులాల్లో ఆరవ తరగతి నుండి తొమ్మిదోవ తరగతి వరకు ఖాళీగా వున్న సీట్లకు ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేస్తున్నట్లు జిల్లా సమన్వయ అధికారి కె.జయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీటు కావాలనుకున్న విద్యార్థులు ప్రవేశ దరఖాస్తును జిల్లా సమన్వయ అధికారి కార్యాలయంలో గాని దగ్గరలో వున్నటువంటి అంబేద్కర్ గురుకులాల్లో అందజేయాలన్నారు. దరఖాస్తులను ఈనెల 20 నుండి 23వ తేదీ వరకు సాయంత్రం 4గంటలలోపు అన్నీ పని రోజులు, పనివేళలో అందజేయాలన్నారు. అనంతపురం జిల్లాలో ఖాళీలు లేవని సత్యసాయిజిల్లాలో గురుకుల పాఠశాల వారిగా ఖాళీల వివరాలు తెలియజేస్తున్నామన్నారు. ఖాళీగా ఉన్న సీట్లకు బాలికలకు జూన్ 26వ తేదిన బాలురకు 27వ తేదిన బ్రాడ్‌సెట్-2025 మెరిట్ లిస్ట్ ఆధారంగా డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల, కురుగుంట స్కూల్‌లో ఉదయం 10 గంటల నుంచి కౌన్సి లింగ్ జరుగునని తెలియజేశారు.

## ఏఎస్ ఓ గా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఏఎస్ఓగా తలారి శ్రీనివాసులు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. బుక్కరాయసముద్రం మండలం వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ తలారి శ్రీనివాసులును ఏఎస్ఓగా నియమిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా విద్యాశాఖ అధికారిని మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భ ంగా నూతన ఏఎస్ఓకు జిల్లా విద్యాశాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పలువురు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాప్తాడు పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా ఆదినారాయణ

శింగనమల, జూన్ 20 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గం తెలు గుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా శింగనమల మండల కేంద్రానికి చెందిన ఎం.ఆదినారాయణను నియమి ంచారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీలు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మండల కమిటీ, క్లస్టర్ ఇన్‌చార్జ్, యూనిట్ ఇన్‌చార్జ్, గ్రామ కమిటీ బూత్ కన్వీనర్ల ఎంపికను తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



ఎం.ఆదినారాయణ (ఫైల్‌ఫోటో)

## అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న తెలుగుదేశం మహిళలు

అనంతపురం సప్తగిరి సర్కిల్ జూన్ 20 ప్రభాతవార్త

నారా భువనేశ్వరి జన్మదిన సందర్భంగా అన్నదానం చేసిన తెలుగుదేశం మహిళ నేతలుఅనంతపురం సప్తగిరి సర్కిల్ జూన్ 20 ప్రభాతవామ్తాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పుత్రిక, ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి, నిత్యసేవా మూర్తి ఎన్టీఆర్ ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరమ్మ జన్మదినం సందర్భంగా అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాలతో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆంధ్రప్రదేశ్ తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని వాల్మీకి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు, టిడిపి నాయకులతో కలిసి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు రమాదేవి, వరలక్ష్మీ, ఆయేషా, మాధవి, టిడిపి యూనిట్ ఇంఛార్జ్ బెస్త ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు..

## ఏబిసిడబ్ల్యూఓ గా మస్తాన్ బాధ్యతలు స్వీకరణ

అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా బీసీ సంక్షేమ శాఖలో అనంతపురం, కళ్యాణదుర్గం, తాడిపత్రి డివిజన్ కేంద్రాలుగా ఉన్నాయి. అందులో భాగంగా ప్రభు త్వం నూతనంగా ఉరవకొండ డివిజన్‌ను ఏర్పాటు చేసింది. అనంతపురం పట్టణంలో మూడో రోడ్డులో ఉన్న బీసీ బాలుర నెంబర్ 2 హాస్టల్ వార్డెన్‌గా పనిచేస్తున్న మస్తాన్‌కు ఉరవకొండ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ (ఎఫ్ఎసి)గా బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ డాక్టర్. వి.వినోద్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మధ్యాహ్నం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు సంక్షేమ శాఖ అధికారులు, వార్డెన్లు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.



మస్తాన్

## గురుకుల పాఠశాలను సీట్ల సంఖ్య పెంచాలి

### - ఐక్య విద్యార్థి సంఘాలు డిఇఓకి వినతి

అనంతపురం న్యూటౌన్, జూన్ 20 ప్రభాతవార్త

గురుకుల పాఠశాలను సీట్ల సంఖ్య పెంచాలని ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు శుక్రవారం డిఇఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతిభ భారతి, విఎస్ఐవి రాష్ట్ర అధ్యక్షుడు టిపి రామన్న, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు వై.ఓబులేష్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లాలో అంబేద్కర్ గురుకుల పాఠశాలను పెంచాలని ఐక్య విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నా మన్నారు. అత్యంత కరువు జిల్లాలో బడుగు బలహీన వర్గాల విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అంబేద్కర్ గురుకుల పాఠశాలను పెంచాలని అదేవిధంగా గురుకుల పాఠశాలలో మోలిక వసతులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు హిర ణ్య, ప్రిన్స్, శంకర్, బాలాజీ నాయక్, కార్తీక్ తదితర నాయకులు పాల్గొన్నారు.



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## బెస్త సేవా సంఘం ఆధ్వర్యంలో ఆస్పత్రి వద్ద అన్న వితరణ

అనంతపురం కల్చరల్, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరమ్మ, రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రల పుట్టినరోజు సందర్భంగా బెస్త సేవా సంఘం జిల్లా గౌరవాధ్య క్షులు, టీడీపీ నాయకులు మేక చంద్ర బాబు, విజయలక్ష్మిల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరమ్మ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షిస్తూ.. నారాయణ సేవ ఏర్పాటు చేశామని వారు తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాయలసీమ యువజన అధ్యక్షులు, తెలుగు యువత మాజీ జిల్లా అధికార ప్రతినిధి జశ్వంత్ వ్యాస్, 16వ డివిజన్ ఇన్‌చార్జ్ బెస్త అంజి, 24వ డివిజన్ నాయకులు బెస్త అశోక్, బెస్త సూరి, సాకే పవన్, నరేష్, దుర్గాప్రసాద్, బీసీ నాయులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు టీడీపీ అర్బన్ కార్యాలయంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.



అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న బెస్త సేవా సంఘం నేతలు

## కూటమి పాలనలో ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాడండి

### - సాకే మహేష్‌కు సూచించిన అనంత

అనంతపురం సిటీ, జూన్ 20 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి పాలనలో ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాలపై, ఎస్టీలపై జరుగుతున్న ఆకృత్యాలపై పోరాడాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన సాకే మహేష్ శుక్రవారం పెద్ద ఎత్తున ఎస్టీ సంఘం నేతలు, సన్నిహితలతో తరలివచ్చి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని గజమాలతో సన్మానించారు. తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కమిటీలో నియమించినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసిపి గిరిజన విభాగాన్ని బలోపేతం చేసే దిశగా కృషి చేయాలని సూచించారు. వైసిపి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు మేలు చేకూరిందన్నారు. కూటమి పాలనలో గిరిజనులపై దాడులు, ఆకృత్యాలు అధికమయ్యాయని, ఆయా సమస్యలపై పోరాడాలని సూచిం చారు. కార్య క్రమంలో యువజన విభాగం జిల్లా అధ్యక్షులు సాకే చంద్రశే ఖర్, ఎస్టీ సెల్ నేతలు సాకే శ్రీనివాసులు, సాకే రాజు, సాకే కొత్త సుబ్బరాయుడు, సాకే గంగయ్య తదితరులు పాల్గొన్నారు.



గజమాలతో అనంతను సన్మానిస్తున్న ఎస్టీ సెల్ నేతలు

## నాటు సారా రహిత జిల్లాగా మారుద్దాం

### ఎక్సైజ్ డిసీ నాగమద్దయంయ్య



సమావేశంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులను ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య

అనంతపురం వైద్యం జూన్ 20 ప్రభాతవార్త

అనంతపురం ఉమ్మడి జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా రూపొందించాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ అధికారులను ఆ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆదేశించారు శుక్రవారం అనంతపురం ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా ఇన్స్పెక్టర్ల సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవోదయం 2.0 లో భాగంగా అనంతపురంలో 51, సత్య సాయి జిల్లాలో 38 నాటు సారా రహిత గ్రామాలుగా ప్రకటించబడ్డాయని ఈ జాబితాలోకి మిగిలిన గ్రామాలను చేర్చే లాగా చర్యలు తీసుకొని నాటు సారా రహిత జిల్లాగా రూపొందించాలని తెలిపారు. నాటు సారా తయారీ దారులపై నిరంతరం నిఘా ఉంచి దాడులు చేసి నాటు సారా నిర్మూలిం చాలని మద్యం షాపులలో ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించేలాగా మద్యం షాపు పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలాగా సమయపాలన పాటించే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలన్నారు వివిధ కేసులలో పట్టబడిన వాహనా లు వేలం వేయాలని సూచించారు కళ్ళు దుకాణాలలో శాంపిల్స్ సేకరించి కల్తీ కళ్ళు విక్రయాలు జరగకుండా నివారించాలన్నారు. కర్ణాటక మద్యం జిల్లాలు సరఫరా కాకుండా నిఘా పెంచాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అనంతపురము జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి రామమో హన్ రెడ్డి , శ్రీ సత్యాసాయి జిల్లా జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్.గోవింద్ నాయక్, అనంతపు రము అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రేవతి, శ్రీ సత్య సాయి జిల్లా అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూ పరిం టెండెంట్ బి.నరసింహు లు ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొ న్నారు.

**CHANGE OF NAME**

I, JOGI KALPANA (Old Name) W/o. Jogi Yatish Kumar, Resident at D.No. 28-8, Gandhi Bazar, Old Town, Ananthapuramu City, Ananthapuramu Dist, AP. I have Changed my Name from JOGI KALPANA (old name) to **ARAKALA KALPANA** (new name) hence forth my name being called as ARAKALA KALPANA for all purposes.

04ATP20_04ATP20.qxd 20-06-2025 PM 10:58 Page 1



## కష్టాల్లో ఉన్న పేదల కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండ

### సీఎం సహాయనిధిని ఒక్క లక్ష 75 వేల రూపాయలు చెక్ అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్త చెరువు జూన్ 20 ప్రభాతవార్త.

కష్టాల్లో ఉన్న పేద కుటుంబాలకు ఇంటి పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కొత్తచెరువు మండలం మైల సముద్రం గ్రామానికి చెందిన ఎన్ .కళావతికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 1,75,014 ల చెక్ ను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా బాధితురాలికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, పేదలు అనారోగ్య భారిన పడి లక్షలాది రూపాయలు వైద్యానికి ఖర్చు పెట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న వారికి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని విధాలుగా అండగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రవేట్ ,కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ద్వారా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి కొంత ఆర్థిక సహాయాన్ని కల్పించి వారి కుటుంబాలలో వెలుగులు ప్రసాదించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద కొడుకుగా ఆదుకు ంటున్నారని తెలిపారు. . ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేస్తున్న ఎమ్మెల్యే

## పదవుల కోసం మాత్రమే కాదు...పార్టీ పటిష్టతకు కృషి చేయాలి

### - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుత్తి, జూన్ 20 ప్రభాతవార్త

పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తకు తగు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. పార్టీ పదవులు అలంకారప్రా యం మాత్రమే కాదని, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచించారు. స్థానిక సితార ఫంక్షన్ హాల్లో శుక్రవారం పార్టీ సంస్థాగత కమిటీ నిర్మాణాలపై ఔత్సాహికులతో దరఖాస్తుల స్వీకరించేందుకు కార్యకర్తల విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం పార్టీ అభ్యర్థులు గెలుపొందే విధంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జరగబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీని భూస్థాపితం చేయాలని ఆయన కోరారు. నారా లోకేష్ రెడ్‌బుక్ మూసివేసినప్పటికీ, తాను స్థానిక సంస్థల ఎన్నికల తరువాత రెడ్‌బుక్ ఓపెన్ చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం గుత్తి అర్బన్, రూరల్, పామిడి అర్బన్, రూరల్ నుండి కన్వీనర్ల పదవులకై దాదాపు 30 మందికిపై ఔత్సాహికులు ఎమ్మెల్యేకి దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులను కేంద్ర కార్యాలయానికి పంపుతామని, ఆశావాహులు ఎంతమంది వున్నా ఒకరికి అవకాశం వస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నా రు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ రాష్ట్ర డైరెక్టర్ కె.సి హరి, గుంత కల్లు నియోజకవర్గ అబ్జర్వర్ తిమ్మయ్య చౌదరి, ఎలక్షన్ అబ్జ ర్వర్ పర్వీన్‌భాను, రూరల్ అబ్జ ర్వర్ శ్రీధర్‌బాబు, గుంతకల్లు పట్ట ణ అబ్జర్వర్ ఆవుల కృష్ణయ్య, గుత్తి పామిడి ఇన్‌చార్జ్ గుమ్మనూ రు ఈశ్వర్‌తో పాటు పెద్దసంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతున్న దృశ్యం

## బీసీ కాలనీలో త్రాగునీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

### ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లెకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన కాలనీవాసులు

కొత్త చెరువు:, జూన్ 20 ప్రభాతవార్త.

కొత్త చెరువు బీసీ కాలనీలో గత కొంత కాలంగా త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో వెంటనే స్పందించి త్రాగునీటికి పరిష్కారం చూపారు. కొత్త చెరువు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో నిర్మించిన సత్యసాయి వాటర్ ట్యాంక్ ను శుక్రవారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తులో త్రాగునీటికి ఇబ్బందులు ఉన్నచోట ప్రత్యా మ్నాయంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని లేదా నూతన బోరు తవ్వకం చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కొత్త చెరువు బీసీ కాలనీలో స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రజల సమస్యలపై తక్షణం పరిష్కా రం చూపాలని స్థానిక ఎంపి డిఓ నటరాజ్ కు సూచిం చారు. ఈ కార్యక్ర మంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్, టిడిపి జిల్లా సీనియర్ నాయ కులు సామకోటి ఆదినా రాయణ, కొత్తచెరువు మండల టిడిపి నాయకులు ఒలిపి శ్రీనివా సులు, భైరాపురం సర్పంచ్ రవి ,మాజీ ఎంపీటీసీ సుధాకర ,మాజీ సర్పంచ్ రమేష్ రెడ్డి ,తెలుగు యువత నాయ కులు కేశాపురం లక్ష్మీ నారాయణ రెడ్డి ,టీడీపీ మహిళా సంఘ నాయకురాలు భాగ్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.


సత్యసాయి వాటర్ ట్యాంక్ ప్రారం భిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

## హుస్సేన్ మృతదేహానికి నివాళులు అర్పించిన అనంత, పలువురు నేతలు

### - వేలాది మందిగా అస్రునయనాల మధ్య అంత్యక్రియలు

అనంతపురం సిటీ, జూన్ 20 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత మాజీ సర్పంచు హుస్సేన్ మృతదే హానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకరట రామిరెడ్డితోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి నివా ళులు అర్పించారు. గిద్దలూరు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమా దంలో రాజీవ్ కాలనీ మాజీ సర్పంచు హుస్సేన్ మృతి చెందిన సం ఘటన తెలిసిందే. హుస్సేన్ మృతదేహాన్ని రాజీవ్ కాలనీలోని ఆయన నివాసంలో వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హుస్సేన్ సతీమణి, సర్పంచు ఆశాబితోపాటు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.

ఒక మంచి నేతను ప్రజా నాయకున్ని వైసిపి కోల్పోయిందని ఈ సందర్భంగా పేర్కొ న్నారు. అదే విధంగా పలువురు వైసిపి నేతలు, కమ్యునిస్టు నాయకులు ప్రజా సంఘాల నాయకుల తోపాటు పెద్ద ఎత్తున రాజీవ్ కాలనీ పంచాయితీ ప్రజలు తరలివచ్చి హుస్సేన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఆయనతోపాటు అనుబంధాన్ని సమస్యల పరిష్కారం కోసం ఆయన చేసిన పోరాటాల కోసం గుర్తు చేసుకుంటూ పలువురు కాలనీల నేతలు కన్నీటి పర్యంత మయ్యారు. వందలాది మంది అస్రునయనాల మధ్య హుస్సేన్ మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.


హుస్సేన్ మృతదేహానికి నివాళులు అర్పిస్తున్న అనంత


హుస్సేన్ భార్య సర్పంచు ఆశాబిని పరామర్శిస్తున్న అనంత

## టిడిపి రూరల్ మండల కన్వీనర్‌గా రెండవసారి ఎంపికైన జింక సూర్యనారాయణ


మండల కన్వీనర్, టిడిపి నాయకులతో ఎమ్మెల్యే పరిటాల సునీత.

అనంతపురం రూరల్, జూన్ 20 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల కన్వీనర్ గా రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ కు చెందిన జింక సూర్యనారాయణను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నియమించారు. ఈ సందర్భంగా జింక సూర్యనారాయణ మాటాడుతూ నా మీద నమ్మకంతో ఎమ్మెల్యే పరిటాల సునీత, యువ నాయకులు పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థలు రూరల్ మండల కన్వీనర్ గా రెండవసారి నియమించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వారి నమ్మకాన్ని ఉమ్ము చేయకుండా మండలంలోని నాయకులందరినీ కలుపుకొని కలిసికట్టుగా పనిచేసి రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేసి మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నా ఎంపికకు సహకరించిన మండలంలోని నాయకులకు కార్యకర్తలకు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నియమితులైన అయనకు టిడిపి నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆర్డిటి సమస్యను రాష్ట్ర పెద్దలు ప్రధాని దృష్టికి తీసుకెళ్తారా ?

**మొదటిపేజీ తరువాయి...** మారింది. రోగులకు అత్యున్నత సేవలు అందిస్తున్న బత్తలపల్లి, కళ్యాణ్ దుర్గం , తదితర ఆర్డిటి ఆసుపత్రులను కొనసాగించడం ఆర్డిటికీ కష్టంగా మారింది. ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను కొనసాగించే విషయంలో జాప్యం జరిగితే ఆసుపత్రులను కూడా ఆర్డిటి మూసివేసే అవకాశం ఉంది. దివ్యాంగ విద్యార్థుల కోసం ఆర్డిటి ప్రత్యేక స్కూల్లు నిర్వహిస్తోంది. దేశస్థాయి, రాష్ట్రస్థాయి క్రీడాకారులను తయారు చేసేందుకు ఆర్డిటి ప్రత్యేక చొరవతో చేస్తున్న కార్యక్రమాలు అన్ని ఇన్ని కావు.. దేశ స్థాయి క్రికెట్ క్రీడాకారులు అదేవిధంగా అంతర్జాతీయ ప్రమాణాలతో అనంతపురంలో ఒక క్రికెట్ స్టేడియాన్ని కూడా ఆర్డిటి నిర్మించింది.. కరువుకు నిలయమైన అనంతపురం జిల్లాలో కరువు నివారణ పనులు, గృహ నిర్మాణం, మహిళాభివృద్ధి లాంటి ఎన్నో కార్యక్రమాలను ఆర్. డి. టి చేపట్టింది. ఆర్డిటి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలంటే ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఎంతో అవసరం. ఇప్పటికే మంత్రి నారా లోకేష్ ఆదేశం మేరకు నరసరావుపేట ఎంపీ, భారత ఆహార సంస్థ చైర్మన్ శ్రీకృష్ణదేవరాయలు ఎఫ్ సి ఆర్ ఏ ఉన్నతాధికారులతో భేటీ అయినట్లు తెలియ వచ్చింది. ఈ విషయంలో అనంతపురం జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు చొరవ తీసుకొని ఢిల్లీకి వెళ్లి కేంద్ర పెద్దలపై ఒత్తిడి తీసుకురావాల్సి న అవసరం ఎంతైనా ఉంది. భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి వస్తున్న నేపథ్యంలో రాష్ట్ర పెద్దలు స్పందించే విధంగా అనంతపూర్ జిల్లా ప్రజా ప్రతినిధులు తగిన చొరవ తీసుకుంటారని ఆశిద్దాం.

## గంజాయి తరలింపు సమాచారంతో పోలీసుల విస్తృత తనిఖీలు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త

గంజాయి, తదితర మత్తు పదార్థాల తరలింపు సమాచార ంతో జిల్లా ఎస్పి పి.జగదీష్ ఆదేశాల మేరకు స్థానిక రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండ్ ప్రాంతాల్లో మూడవ పట్టణ సిఐ శాంతిలాల్ ఆధ్వర్యంలో పోలీసులు శుక్రవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టా రు. ఇందులో భాగంగా తర్ఫీదు పొందిన జాగిలంతో అనంతపురం రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండ్‌లో విస్తృత తనిఖీలు చేశారు. అనుమానితుల బ్యాగులు, లగేజీలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సాధారణ ప్రయాణీకులకు అసౌకర్యం కలగకుండా తనిఖీలు నిర్వహించారు.

డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టిన దృశ్యం



## ఓర్పు, సహనం, క్రమ శిక్షణకు మారుపేరు నారా భువనేశ్వరి

### - నారా భువనేశ్వరి జన్మదిన వేడుకల్లో అర్బన్ టిడిపి నాయకులు

### - పార్టీ కార్యాలయంలో భువనేశ్వరి, మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త

ఒక ముఖ్యమంత్రి కూతురుగా, మరో ముఖ్యమంత్రి భార్యగా, ఒక కార్యదక్షుడైన యువ నాయకుడి తల్లిగా నారా భువనేశ్వరికి దక్కిన గౌరవం బహుశా మరే మహిళకు దక్కదని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జన్మదిన వేడుకలను శుక్రవారం స్థానిక అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఓర్పు, సహనమే కాకుండా క్రమశిక్షణకు మారు పేరు భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లిన సమయంలో బాధను గుండెల్లో దాచుకుని ప్రజల మధ్యకు వచ్చారన్నారు. రాష్ట్రానికి ఒక క్రమశిక్షణ కలిగిన నాయకున్ని అందించిన తల్లి నారా భువనేశ్వరి అన్నారు.

త్వరలో నారా లోకేష్ కూడా ముఖ్యమంత్రి అవుతారని అప్పుడు ఆమెకు దక్కిన గౌరవం మరెవరికి ఉండదన్నారు. మరోవైపు బిసి సామాజిక వర్గం నుండి వచ్చిన మంత్రి కొల్లు రవీంద్ర అంచలంచెలుగా ఎదుగుతూ మంత్రి కూడా అయ్యారన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొని ధైర్యంగా నిలబడ్డా న్నారు. అందుకే ఆయన మరోసారి మంత్రి అయ్యారని గాడితప్పిన ఎక్సైజ్ శాఖను సమర్థవంతంగా నడిపిస్తున్నార ని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో టిడిపి యువ నాయకుడు సుందర్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి బిసి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, టిడిపి సీనియర్ నాయకులు మేకా చంద్రబాబు, బెస్త సాదికార కమిటీ సభ్యులు చేపల హరి, తెలుగు యువత నాయకులు జశ్వంత్ వ్యాస్, టిడిపి నాయకులు కదిరప్ప, కరుణాకర్, ఈడిగ నాగభూషణం, కరణం ప్రతాప్, బెస్త అంజి, బెస్త అశోక్, సాకే పవన్, నరేష్, అమర్, సంగ పవన్‌కుమార్, దుర్గా ప్రసాద్, సిరిశాల రాంబాబు, తెలుగు మహిళలు రమాదేవి, వరలక్ష్మి, అయేషా, మాధవి తదితరులు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న నాయకులు

## యోగాంధ్ర కార్యక్రమం కోసం ఏర్పాట్లు పూర్తి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త

అంతర్జాతీయ యోగా దినోత్స వంలో భాగంగా శనివారం నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం కోసం పక్కాగా ఏర్పాట్లు చేపట్టామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని పిటిసి గ్రౌండ్ లో శనివారం నిర్వహించే యోగాంధ్ర జిల్లా స్థాయి కార్యక్రమం ఏర్పాట్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుండగా, ఇందులో దాదాపు 5 వేల మంది పాల్గొనేలా అన్ని రకాల ఏర్పాట్లు చేశామన్నారు.

పిటిసి గ్రౌండ్‌లోకి ప్రజలు వచ్చి వెళ్లేందుకు వీలుగా పోలీసులు ఏర్పాటు చేశారన్నారు. గ్రౌండ్లో గ్రిడ్లను ఏర్పా టు చేసి అక్కడ గ్రిడ్ ఇన్‌చార్జ్‌లను నియమించాలని, 25 మంది చొప్పున ఒక గ్రిడ్ ఏర్పాటు చొప్పున, దాదాపు 200 వరకు గ్రిడ్‌లు ఏర్పాటు చేశామ న్నారు, గ్రిడ్ ఇన్‌చార్జ్‌కు ప్రజలకు అందించేందుకు సర్టిఫికెట్స్, టీషర్ట్స్, క్యాప్స్ అందించాలని సూచించారు. డిఆర్ఓ, డిఆర్‌డిఏ పిడి, డిఎంహెచ్ఓ వెన్యూ ఇన్‌చార్జ్‌లతో సమావేశం ఏర్పాటు చేసుకొని వారికి ఏం చేయాలి అనేది తెలియ చేయాల న్నారు. విశాఖపట్టణంలో ప్రధాన మంత్రి పాల్గొనే కార్యక్రమాన్ని లైవ్ లింక్ ఇవ్వడం జరుగుతుం దని, ఇందుకోసం ఎల్ఈడి స్క్రీన్ల ను ఏర్పాటు చేయాలన్నారు. కార్య క్రమానికి హాజరైన వారికి స్నాక్స్, తాగునీరు అందించేందుకు వీలుగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిటిసి గ్రౌండ్‌లో ఏర్పా ట్లన్నీ పూర్త య్యాయన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవ ంతంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు.


ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

## మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరం

### - పల్లా శ్రీనివాసరావును పరామర్శించిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 20 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం మృతి చాలా బాధాకరమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం పల్లా శ్రీనివాసరావును పరామర్శించారు. విశాఖపట్టణంలోని సీతంపేటలో గల పల్లా శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పల్లా శ్రీనివాసరావుకు, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పల్లా సింహాచలం ఈ ప్రాంతానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపి పార్థ సారథి, ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు, కార్మిక సంక్షేమ బోర్డు ఛైర్మన్ వెంకటశివుడు యాదవ్, ఏడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ముంతిమడుగు కేశవ రెడ్డి, టిడిపి రాష్ట్ర అధి.కార ప్రతినిధి ఆలం నరస నాయు డు, టిడిపి రాష్ట్ర కార్యని ర్వాహక కార్యదర్శి రామలిం గారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్య దర్శి రాయల్ మురళి, ఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటప్ప, టిడిపి నాయకుడు రాంప్రసాద్, అనం తపురం జిల్లా టిడిపి నాయ కులు పరామర్శించారు.


పల్లా సింహాచలం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

## సంపద సృష్టించి సంక్షేమ ఫలాలు అందించగల సమర్థుడు చంద్రన్న

### - అజాతశత్రువు "పల్లె"పై చేసే ఆరోపణలు సూర్యనిపై ఉమ్మడమే

### - ఏపి అర్బన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరక్టర్ భుక్యా ఖాలేనాయక్

ఓబుళదేవరచెరువు, జూన్ 20, ప్రభాతవార్త : సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించగల

సమర్థుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని ఏపి అర్బన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరక్టర్ భుక్యా ఖాలేనాయక్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో వెంకటాపురం ఎంపీటిసి బైముతక శ్రీనివాసులతో కలసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖాలేనాయక్ మాట్లాడుతూ....ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న వ్యక్తి అన్నారు. భావితరాలుకు ఏమి అవసరమో వాటిపై దృష్టి కేంద్రీకరించి ఆదిశగా అమలు చేసేందుకు ప్రణాళికలు రచించగల మేధాశక్తిగల సంపన్నుడు చంద్రబాబు అన్నారు. చంద్రబాబు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు పెడుతోందన్నారు. కూటమి ప్రభుత్వ ఏర్పడి సంవత్సర కాలం పూర్తిఅయిందన్నారు. 5.5 కోట్ల ఆంధ్రుల కళల రాజధాని అమరావతి, జీవనాడి పోలవరం అన్నారు. వీటి నిర్మాణానికి పిఎం నరేంద్ర మోదిని ఒప్పించి ప్రత్యేక నిధులు తీసుకువచ్చారన్నారు. దీంతో పోలవరం, అమరావతి పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. 2027 నాటికి రాజధాని పనులు పూర్తిచేయడే లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. ప్రతి సోమవారం పోలవరం పనులను స్వయంగా సిఎం చంద్రబాబు నాయుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. ఏపి ప్రజల జీవనాడి పోలవరం -బెనకరచర్ల డ్యాం నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. ఏపిలోని ప్రతి జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. సూపర్ సిక్స్ పథకాల్లోని ఉచిత గ్యాస్, తల్లికి వందనం పథకాలు ప్రారంభించారన్నారు. త్వరలోనో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అములుకు రంగం సిద్ధం చేశారన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వృద్ధులు, వితంతువులకు రూ 4 వేలు, దివా ్యంగులకు రూ 6 వేలు, డయాలసిస్ వ్యాధిగ్రస్తులకు రూ 15 వేలు అందించామన్నారు. రాష్ట్ర బడ్జెట్ లోటు ఉన్నప్పటికి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టుదలతో ఉన్నారన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో వినూత్న మార్పులు తీసుకువ చ్చారన్నారు. విద్యార్థులు కడుపునిండా అన్నంతిని బాగా చదువుకోవాలని దొడ్డ బియ్యంకు బదులుగా సన్న బియ్యం అందించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంద న్నారు. అదే ఇప్పటికే రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకువ చ్చారాన్నరు. విశాఖ రైల్వేజోన్, ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ కాకుండా ఆపి వాటికి నిధులు తీసుకువచ్చారన్నారు. చరిత్రలో నిలిచేపోయేలా సిఎం చంద్రబాబు పాలన సాగుతోందన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల ఆత్మ బంధువు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజలతో 30 సంవత్సరాలుగా విడదీయరాని బంధం ఉందన్నారు. ప్రజలు కష్టాల్లో ఉంటే చూసి సహించే వ్యక్తి కాదన్నారు. యాక్సిడెంట్ అయిన, చనిపోయినా, మరే కారణంతో అయినా ఇబ్బందుల్లో వారి కష్టల్లో పాలుపంచుకున్న వ్యక్తి పల్లె అన్నారు. విద్యాసంస్థల ద్వారా అనేక మంది పేద విద్యార్థులకు విద ్యను అందించారన్నారు. 4వేల మందికి ఉపాధి కల్పిం చి వారికి అండగా ఉన్నార న్నారు. ఎమ్మెల్యే, విప్, ఎమ్మెల్సీ, మంత్రి, చీఫ్ విప్ గా సుదీర్ఘంగా రాజకీయాల్లో ఉనా ్నరన్నారు. ఏనాడు కూడా కక్ష్య సాదింపు చర్యలు చేపట్టలే దన్నారు. ఎవరిని కూడా రాజకీయంగా వేదించలేద న్నారు. పల్లెను విమర్శిస్తున్న కుహనా రాజకీయ వాదులు, అవినీతి పరులు, తిన్నింటి వాసాలు లెక్కించే వాళ్లు అసత్య ఆరోపణలు చేసిన మాత్రానా ఆయన చరిస్మా ఏమాత్రం తగ్గదన్నారు. అజాతశత్రువు పల్లెను విమర్శిస్తే సూర్యనిపై ఉమ్మితి వారి ముఖంపై పడుతుందో వారికి కూడా ఇదే వర్తిస్తుందని హితవు పలికారు.


మాట్లాడుతున్న ఖాలేనాయక్

## కార్మికులకు 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం జూన్ 20 ప్రభాతవార్త

కార్మికులకు 8 గంటలు ఉన్న పనివిధానాన్ని 10 గంటలకు పెంచుతూ రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి డిమాండ్ చేశారు, శుక్రవారం ఆ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నగరంలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు, ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కేంద్రంలో ఉన్న ప్రభుత్వం మారుస్తూ లేబర్ కోడ్స్ తీసుకొస్తే దానికి వంత పాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం బాధాకరమన్నారు,ఎన్నికల ముందు కార్మికుల పక్షపాతి అని చెప్పుకున్న కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్డీఏ ప్రభుత్వ నిజస్వరూపం బయట పడిందన్నారు,

1886 లోనే 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని చికాగో నగరంలో ఉద్యమం జరిగిందని ఆ విజయం స్ఫూర్తిగా మేడే ని ప్రపం చ మంతా కార్మికులు పండుగలా జరుపుకుంటున్నామని గుర్తుకు చేసా రు, చంద్రబాబు,పవన్ కళ్యాణ్ ప్రవర్తన కార్మికుల హక్కులను కాలరాసే విధంగా ఉందన్నారు,కేంద్రం తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను పక్క రాష్ట్రాలైన కర్నాటక,తమిళనాడు,కేరళ,తెలంగాణలు అమలుచేయమని చెబుతుంటే మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మాత్రం దానికి భిన్నంగా ఉందన్నారు,కార్మిక సంఘాలు కొన్ని సంవత్స రాలుగా లేబర్ కోడ్సు రద్దుచేయాలని పోరాటం చేస్తుంటే కూటమి ప్రభుత్వానికి కనబడ లేదా అన్నారు,10 గం టల నిర్ణయాన్ని వెనక్కి తీసు కు నేంత వరకూ ఉద్యమం కొన సాగుతు ందన్నారు,కార్మిక ఉద్య మాల ద్వారా బుద్ధి చెబుత ామని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేష్ గౌడ్, నగర కార్యదర్శి కృష్ణుడు,నగర అధ్య క్షులు చిరంజీవి,ఆటో యూని యన్ జిల్లా అధ్యక్షులు రాజు, భవనిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రామాంజనేయులు,రామకృష్ణ, ఆటో యూనియన్ జిల్లా కోశాధికారి కృష్ణ నాయక్, నగర అధ్యక్షులు దుర్గాప్రసాద్, మున్సిపల్ యూ నియన్ నాయకులు వేణుగోపాల్, రామాంజనేయులు, తిరుమల య్య, ప్రసాద్, మెడికల్ యూనియన్ నాయకులు నారప్ప,ప్రశాంత్, హమాలీ వర్క ర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అక్బర్,ఆర్టీసీ పోర్టర్స్ యూనియన్ నాయకులు భాష తదితరులు పాల్గొనడం జరిగింది.



నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐటీయూసీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు